



అధికారుల దష్టికి తీసుకెళ్లాం..

నరాల శ్రీ వాణి నల్లగొండ వైద్య విద్యా కళాశాల ప్రిన్సిపాల్

ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో మంచినీటి కొరత తీవ్రంగా ఉందని జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులకు ఇప్పటికే లిఖితకపూర్వకంగా దష్టికి తీసుకెళ్లాం. అదేవిధంగా బాలికలను ఆకతాయిలు వేధిస్తున్నట్లు మా దష్టికి వచ్చింది. ఈ విషయంపై జిల్లా పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశామని పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మెడికల్ కళాశాలలో.. సమస్యలు తిష్ట

- వేధిస్తున్న మంచినీటి కొరత
- మెడికోలకు ఆకతాయిల వేధింపులు
- రవాణా తిప్పలు
- అప్పన్న హస్తం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ వైద్య విద్యా కళాశాలకు పూర్తిస్థాయిలో 40 ఎకరాలలో నూతన భవనం ప్రారంభమైందని సంతోషం కంటే కష్టాలు ఎక్కువ అయ్యాయని చెప్పుకోవచ్చు గత ఎడాది. డిసెంబర్ 7న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమై డిసెంబర్ 25 వరకు కళాశాలను నూతన భవనంలోకి మార్చారు. ఇంతవరకు బాగున్నప్పటికీ . అసలు సమస్య మొదలైంది. నల్లగొండ పట్టణం శివారులో గల ఎస్ఎల్బీసీ గంధవారిగూడెంలో పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈ కళాశాలను నిర్మించారు. నిర్మాణం అయితే పూర్తి చేశారు కానీ. సౌకర్యాలు ఇంకా మెరుగుపడలేదు. ఈ వైద్య విద్యా కళాశాలలో సుమారు 1000 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు వారికి కావలసిన హాస్టల్ వసతి, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో అధికారులు అష్ట కష్టాలు పడుతున్నారు. కళాశాల నిర్మాణం పూర్తి కావడంతో కళాశాలను పూర్తిస్థాయిలో బదిలీ చేశారు. అదే ప్రాంగణంలో నిర్మించిన బాలికల హాస్టల్ ను ఇంకా బదిలీ చేయలేదు. వేసవికాలం కంటే ముందే భూగర్భ జలాలు పడిపోవడంతో ఈ కళాశాలలో నీటి కష్టాలు మొదలయ్యాయి అధికారులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

మెడికోలకు ఆకతాయిల వేధింపులు...

ప్రభుత్వ వైద్య విద్య కళాశాల నల్లగొండ పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో బాలికల హాస్టల్ను గతంలో ఉన్న చోటు నుంచి ఇక్కడికి బదిలీ చేయకపోవడంతో కళాశాలకు వచ్చేబాలికలకు ఆకతాయిలా వేధింపులు ఎక్కువయ్యాయి అని మెడికోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆటోలను ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడం వల్ల వారికి డబ్బులు చెల్లించే క్రమంలో ఫోన్ పే గూగుల్ పే ద్వారా చెల్లించాల్సి రావడంతో ఆ బాలికల ఫోన్ నెంబర్లకు ఆకతాయిలు వాట్సప్ కాల్ చేసి వేధిస్తున్నారని, హాస్టల్ నుంచి కళాశాలకు వచ్చి పోయే దారిలో సైతం ఆకతాయిలు ఆటపట్టిస్తున్నట్లు వైద్య కళాశాల విద్యార్థినులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇదే విషయంపై ఆ కళాశాల ప్రిన్సిపాల్ కు పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొంటున్నారు.

మెడికల్ కళాశాలను వేధిస్తున్న మంచినీటి కొరత

నల్లగొండలోని ప్రభుత్వ వైద్య విద్య కళాశాలకు వేసవి కాలం కంటే ముందే భూగర్భ జలాలు పడిపోవడంతో ఆ కళాశాలలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ కళాశాలలో మొత్తం వెయ్యి మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నూతనంగా నిర్మించిన ఈ కళాశాల భవనం ఆవరణలో వేసిన రెండు బోర్లలో ఒక బోరులో అంతంత మాత్రమే నీళ్లు రావడం, మరొక బోరు పడకపోవడంతో ఆ కళాశాల అధికారులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. వెయ్యి మంది విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తగినంత నీటి సౌకర్యం లేకపోవడం వల్ల అష్ట కష్టాలు పడాల్సి వస్తుందని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాలికలకు రవాణా తిప్పలు..

నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ వైద్య విద్యా కళాశాలలో వెయ్యి మంది విద్యార్థుల్లో 700కు పైగా బాలికలే అన్ని కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్నారు. మూడు నెలల క్రితం వరకు నల్లగొండ ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలోనే కళాశాలను నిర్వహించారు. కళాశాలకు కొద్ది దూరంలోనే బాలికల కోసం వసతి గహాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం బాలికల వసతి గహాన్ని పాత హాస్టల్లోనే కొనసాగిస్తున్నారు. విద్యార్థులు హాస్టల్ నుంచి కళాశాలకు రావాలన్నా, ఇతర కోర్సుల్లో చదివే బాలికలు సైతం ప్రభుత్వాస్పత్రిలో విధులు నిర్వహించేందుకు వెళ్లడానికి రవాణా సౌకర్యం లేకపోవడంతో బాలికలకు ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి కష్టాలు రవాణా తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సింగ్ కళాశాల, ఇతర కోర్సుల విద్యార్థులు నైట్ డ్యూటీ చేసే క్రమంలో రవాణా తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్పన్న హస్తం .కోసం ఎదురుచూపులు..

నల్లగొండ ప్రభుత్వ వైద్య విద్యా కళాశాల పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల వైద్య విద్య కళాశాల నుంచి నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి రాకపోకలు జరపడానికి విద్యార్థులకు రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దాతలు గాని ప్రభుత్వ అధికారులు కానీ స్పందించి కళాశాలకు బస్సు సౌకర్యం కల్పిస్తే రవాణా తిప్పలు తప్పుతాయని అప్పన్న హస్తం .కోసం ఎదురు. చూస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. దాతలు గాని ప్రభుత్వ అధికారులు స్పందించి కళాశాలకు బస్సులు కేటాయించాలని కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ప్రజాపోరు బాట

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు బొమ్మకంటి అంజయ్య అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసే విధంగా మండల, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యులు అందరూ గ్రామ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలను కూడా అధ్యయనం చేస్తూ వాటిని లిఖిత పూర్వకంగా రాసుకొని పై కమిటీలకు అందజేయాలన్నారు. వాటితో పాటు ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల28 న జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆ ధర్నాలో ప్రజలు, రైతులు, కార్మికులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల23 న స్వాతంత్ర సమర యోధుడు షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కాగడాల ప్రదర్శనతో పాటుగా బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే,డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి,పుల్లెంల శ్రీకర్,పతాని శ్రీను,జూకూరి నాగయ్య,నగిరె కృష్ణయ్య,బొంగర్ల వెంకటయ్య,తంగెళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి



- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్ లో ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ - మెప్మా , స్వయం సహాయక సంఘాలలి మహిళలతో నిర్వహిస్తున్న లిఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వెళ్తున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి లిరేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన కొనసాగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసేందుకు మన ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, పీఆర్ పి బక్కయ్య, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే అసెంబ్లీలో 50 మంది మహిళ ఎమ్మెల్యేలే

- కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-క్లాక్టవర్

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం నల్గొండ పట్టణంలోని వెంకటేశ్వర హెూటల్ బ్యాంకట్ హాల్లోనల్గొండ పట్టణంలో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో 150 సీట్లు ఉంటే అందులో 50 మంది మహిళలే ఎమ్మెల్యేలుగా ఉంటారన్నారు. మహిళా బిల్లు కూడా త్వరలో అమలవుతుందని పేర్కొన్నారు. బీసీ కులగననతో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ వర్తిస్తుందని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలో 1000 కొత్త ఆర్టీసీ బస్సుల మెయింటెనెన్స్ను మహిళా సంఘాలకు అప్పగించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయనున్నట్టు తెలిపారు. వీటిలో నల్గొండ జిల్లాలోని మహిళా సంఘాలకు 50 బస్సులను కేటాయిస్తామన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడారు. . ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులను, మహిళ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప అశోక్ సుందర్, రాష్ట్ర కార్యదర్శి ఎస్కే జాను, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిమల్ల నాగమణి రెడ్డి, జిల్లా కార్యదర్శి లలిత, సదాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలకు సమానావకాశలు కల్పించినప్పుడే సాధికారత : జడ్జి



నవతెలంగాణ -నకిరేకల్

స్త్రీలకు సమానావకాశాల కల్పనకు కంకణబద్ధం అయినప్పుడే సామాజిక సమ్మిళిత ప్రగతికి ఊతంగా స్త్రీ సాధికారత సాకారమవుతుందని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్ పేర్కొన్నారు. టీఎస్ యుటిఎఫ్ నకిరేకల్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా సమానత్వంతో కూడిన మహిళా సాధికారత అనే అంశంపై మహిళా చైతన్య సదస్సు ఎస్ టి ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ గోనె శ్రీలత అధ్యక్షతన నిర్వహించారు. . ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో స్త్రీలకు అన్నింటి సమాన అవకాశాలు ఆశిస్తున్న అమలుకు నోచుకోవడం లేదన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సైదమ్మ, యశోద, పి.జ్యోతి, దేవయాని, ఎస్.పద్మ, మానసా, సుందరి, పద్మలత, జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్, ఆర్.రాకేష్ కుమార్, కె.రవి కుమార్, పి.జయసాగర్ నాయకులు సత్యనారాయణ, కిశోర్, చక్రపాణి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజకీయాలకతీతంగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాలని అందులో రాజకీయ జోక్యం ఉండరాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని జప్తి వీరప్పగూడెం గ్రామంలో శనివారం ప్రజా సమస్యల అధ్యయన పోరు యాత్రలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పేదలకు ఇల్లు కేటాయించకపోవడంతో చాలామంది ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త రేషన్ కార్డులు లేక పాత రేషన్ కార్డులో అదనంగా పేర్లు చేర్చుకునే అవకాశం లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే గ్రామాలలో రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే అందించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24 25 26 తేదీలలో మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఈ ధర్నా విజయవంతానికి నిజానికి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉన్న వెంకటేశ్వర్లు సిపిఎం శాఖ సభ్యులు నాగరాజు, అంజయ్య ,చిరంజీవి ,మధు, జానయ్య ,శీను, తదితులున్నారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ కాలనీవాసులు తమకు విద్యుత్ సమస్య ఉన్నదని ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ కావాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కు విన్నవించారు.స్పందించిన ఎమ్మెల్యే శనివారం 25 కే.యు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయించి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కాకులవరం అశోక్ రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ అందుగుల ముత్యాలు,మాజీ ఉపసర్పంచ్ వనపర్తి యాదయ్య, గ్రామ శాఖ కూరంపల్లి జంగయ్య,సిలువేరు యాదయ్య,మామిడి అంజయ్య,గ్యార వెంకటేష్, అందుగుల అంజయ్య, పల్లెటి యాదయ్య, ముక్కం రాములు, కురంపల్లి మారయ్య కురంపల్లి శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



దేవాలయ కమిటీ చైర్పర్సన్గా రమ్య రామలింగారెడ్డి



నవతెలంగాణ-చండూరు

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్పర్సన్గా గున్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, పాలకవర్గం సభ్యులను శనివారం ఎండోమెంట్ కార్యనిర్వాన అధికారులు అంబటి నాగిరెడ్డి, పరిశీలకురాలు బి. సుమతి ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా బోయపల్లి రాములు గౌడ్, జిల్ల నరసింహ, కురుపాటి వెంకటమ్మ, కారుమల్ల నరసింహ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ... తనను దేవాలయ చైర్మన్ నియమించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన వంతుగా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకులు తిరుపతయ్య, గిరి, శంకర్, మాజీ దేవాలయ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కురుపాటి సుదర్శన్ పాల్గొన్నారు.

ఏకలవ్య స్కూల్లో 16న ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఈనెల 18న 8వ తరగతిలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అవంతీపురం గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ బి.జానునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16న ఉదయం 10.30గంటల నుంచి 12.30గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు హాల్ టికెట్లను మార్చి నుంచి సంబంధింత వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

సమానత్వంకోసం సాగిన సమరమే ఉమెన్స్ డే





నవతెలంగాణ-క్లాక్టవర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే కేవలం సంబరం మాత్రమే కాదు అది సమానత్వం కోసం సాగిన సమరమే ఉమెన్స్ డే గా గుర్తించాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిత ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు.ఈరోజు ఐద్వా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య భవన్ భవనంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యకతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని గంటలు తగ్గాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించాలని అంతర్జాతీయంగా మహిళలోకం గర్జించిన రోజు అని తెలిపారు. మనుస్మృతి కాలమంతా మహిళను అన్ని రకాలుగా అణిచివేసిందన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి మహిళా మణులు తుపాకులు చేత బట్టి నైజాం నిరంకుశ పాలనపై సమరబేరి మోగించారని అన్నారు. చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, జిట్టా సరోజ,నిమ్మల పద్మ,ఉపాధ్యక్షురాలు తుమ్మలపద్మ,చెనబోయిన నాగమ్మ,సహాయ కార్యదర్శులు భూతం అరుణ,కారంపూడి ధనలక్ష్మి, ఎండీ సుల్తాన్, దామెర లక్ష్మి,ఇందిరా, వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎస్ యూటీఎఫ్ నల్గొండ జిల్లా కార్యాలయంలో మహిళ కమిటీ ఆధ్వర్యంలో ఆటల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ వరలక్ష్మి జిల్లా మహిళా కన్వీనర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రభుత్వ విద్యా రంగాన్ని రక్షించటంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, హక్కులు బాధ్యతలు గల సంఘ సభ్యులుగా ప్రతి విషయంలో ప్రశ్నించుకుంటూ సమాజ మార్పు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బి అరుణ, రాష్ట్ర కమిటీ సభ్యులు జీ అరుణ, జిల్లా కార్యదర్శి ఆర్ రమాదేవి, టప్రా జిల్లా నాయకులు వాణిశ్రీ ,సావిత్రిబాయి పటాలి, సంధ్యారాణి, సంతోష, సుశీల జిల్లా కార్యదర్శి కె .సైదులు మురళయ్య ,సిహెచ్ రవీందర్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పేర్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక క్లాత్ మార్చంట్ అసోసియేషన్లో మహిళ దినోత్సవం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, భవాండ్ల పాండు, లక్ష్మీనారాయణ, యూనియన్ నాయకురాలు బొందు పార్వతి, సైదమ్మ, రాధా బాయ్, రషీద, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో...

బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నాయకురాలు షహనాజ్ బేగం కు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ వి నాయకులు షోహెబ్ తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ జ్యోతిబా పూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సోదరీమణులు సుజాత, శారద, నాగలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

విజేత పీజీ కాలేజీలో....

మిర్యాలగూడ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, విజేత పీజీ కాలేజీలో మహిళా దినోత్సవ నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత చిత్రం ఉమా, డాక్టర్ వాసంతి, డాక్టర్ దివ్య రేణుక, శ్రీదేవి లాయర్, కవిత హాస్టల్ వార్డెన్, అరుణ హెడ్మాస్టర్, పూలమ్మహాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ముజ్జ రామకృష్ణారావు, చేగొండి మురళీ యాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, కె సురేష్ యాదవ్, రాజ్ కుమార్, ఫయాజ్, చక్ర, హరి, రామరాజు, సత్యనారాయణ శంకర్ ముదిరాజ్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : మహిళా దినోత్సవం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ మహిళా వర్కర్స్ను శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దయానంద్, గ్రామపంచాయతీ అధ్యక్షులు కార్యదర్శి పాతులోత్ విజయ్, కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, సహాయ ఉపాధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు నాగు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్రవారం అడ్వాన్స్ గా జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఉపాధ్యాయురాళ్లను ఎంఈఓ తరిరాము శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు చంద్రమణి, ఇందుమతి, జానమ్మ, అలివేలు, ,సుశీల, లలిత, పద్మావతి ,షాహిన్ ,మేరెమ్మ, హైమావతి పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

కుటుంబం కోసం అహర్నిశలూ కష్టపడే మహిళలందరికీ శనివారం హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

నార్కట్పల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్లో పనిచేసే మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నార్కట్పల్లి గ్రామపంచాయతీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నిర్వహించిన మహిళా గ్రామ సభకు అంగన్ వాడీ, ఆశా వర్కర్లు ,తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్ , గ్రామ పంచాయతీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలోని సాయి కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పాఠశాల చైర్మెన్ కుంభం జయవర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ కుంభం పద్మ, ప్రిన్సిపాల్ బాలు ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాణి, రేణుక, శివరాణి, శాంతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ బి ఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు . హిల్ కాలనీ మెయిన్ బజార్ మున్నా కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిద్దార్థ హోటల్, ఇళ్లలో పనిచేయుచున్న హేమమ్మ ,మున్సిపాలిటీ కార్మికులు రమావత్ కవిత, పిట్ట మరియా కుమారి ,అనురాధ లను శాలువాతో సత్కరించి వారికి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో సభావత్ చంద్రమౌళి నాయక్ ,ఆదాసు విక్రమ్ ,రిటైర్డ్ డిపిఓ రామ్మోహన్ రాజు ,మంజుల జనార్ధన్ ,మున్నాభాయ్, సీపీఐ(ఎం) నాయకులు వల్లపు నాగార్జున ,సైదారావు ,యోహాన్ ,రామస్వామి ,నక్క కిషోర్ ,పిట్ట సైదులు ,మురళి, రాజు, గాజుల రాము తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

- నాగేశ్వరరావు, అదనపు ఎస్పీనాగేశ్వర్‌రావు



నవతెలంగాణ-సూర్యాపేట

సృష్టికి మహిళా మూలకారణం అని అలాంటి వారిని ఎల్లప్పుడూ గౌరవించి సముచిత స్థానం కల్పించాలని అదనపు ఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని గౌరవంతో సన్మానించి, జిల్లా పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డిఎస్పి నరసింహ చారి, అర్ఐ లు నారాయణ రాజు, నరసింహ,ఆర్ యసై లు సురేష్, రాజశేఖర్, అశోక్, సాయి రాం, మహేష్, మహిళా సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలి

మండలం వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి



నవతెలంగాణ-తుంగతుర్తి

మహిళలు సామాజికంగా విద్య,ఉపాధి,ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందాలని మండల వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి కొనియాడారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు మహిళా ఉద్యోగినులకు కట్ చేసి ఘనంగా సన్మానించి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ. ముందు ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎస్ టికెఆర్ ఆర్ లక్ష్మి,సూపర్వైజర్ ఉపేంద్ర,రజాల్ బి,ఫార్మసిస్ట్ శోభారాణి,సిహెచ్ భారతి, రజిత, రూప, స్వప్న, స్వాతి, కమల, మణి, నాగమణి, మౌనిక, నాగలక్ష్మి, ఆఫ్రిన్, శైలజ, ఆశా కార్యకర్తలు, కంప్యూటర్ ఆపరేటర్ నవీన్, ఆకారపు భాస్కర్ హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, చారి, యాదగిరి పాల్గొన్నారు.

ఎస్ఎల్బీసీ సహాయక చర్యల్లో పురోగతి లేదు

- రాష్ట్రంలో అభివృద్ధి జాడ లేదు
- కమీషన్ ల దందాలు ఎక్కువైనయ్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఎస్ఎల్బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో ప్రభుత్వ పరంగా ఎలాంటి పురోగతి లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.టన్నెల్ వద్ద మంత్రులు పోటీలు పడి మరీ ఫోటోలకు ఫోజులివ్వడం తప్పా పనులో అడుగు ముందుకు పడలేదని విమర్శించారు. అదేవిధంగా 15 నెలల పాలనలో ఏ కాంట్రాక్టర్ కు ఎన్ని నిధులు విడుదల చేశారో దమ్ముంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.కమీషన్ లకు కక్కుర్తి పడి బడా కాంట్రాక్టర్ లకు మాత్రమే నిధులు దోచిపెట్టుతున్నారని ఆరోపించారు.లోటు బడ్జెట్‌లో ఉండి కూడా కాంట్రాక్టర్‌ల జేబులు నింపి తద్వారా మంత్రుల జేబులూ నింపుకున్నారని దుయ్యబట్టారు.ఇక ప్రభుత్వానికి సరైన నీటి ప్రణాళిక లేదన్నారు.జల విధానం తెలియదని పేర్కొన్నారు. నీళ్ల ఇవ్వాలన్నా కనీస సోయి ధ్యాసా లేదని మండిపడ్డారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని డబ్బులు దోచుకోవడం ఒక్కటే తెలుసు సీఎంకు తెలుసున్నారు.కమిషన్ల తో కాలం వెల్లడిస్తున్నారని రాష్ట్రంలో 20 శాతం కమిషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. స్వయంగా సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా లు చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని ప్రజలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు.రాష్ట్రంలో కమీషన్ల కు కక్కుర్తి పడి పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు లకు మాత్రమే బిల్లు లు చెల్లిస్తున్నారని దీని వల్ల చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని విచారం వ్యక్తం చేశారు.దీనిపై ఆర్థిక మంత్రి సమాధానం చెప్పడంతో పాటు శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వీటిని అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతామని పేర్కొన్నారు.ప్రాజెక్టు లల్లో నీళ్ల ఉండి కూడా కాంగ్రెస్ నాయకుల అజ్ఞానం వల్ల పొలాలకు నీళ్ల రావడం లేదని మండిపడ్డారు.గోదావరి కృష్ణా లాల్లో సరిపడా నీళ్ల వున్నా ఇవ్వడం చేతకావడం లేదన్నారు.ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నాయని అయిన ప్రభుత్వం కి సోయి లేదని విమర్శించారు. కరంట్ కూడా సరిగా ఇవ్వడం లేదని 2014 కంటే ముందు ఉన్న పరిస్థితి లు మళ్ళీ వచ్చాయని స్పష్టం చేశారు.ఇసుక దోపిడీ కోసం కాళేశ్వరం లిఫ్ట్ లను నడపడం లేదన్నారు.గోదావరి నీళ్ల తీసుకుపోతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటున్న తెలంగాణ సీఎం లో చలనం లేదన్నారు.తెలంగాణ మంత్రులు దీనిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పై ప్రజలే తిరగబడే రోజులు రానున్నాయని తెలిపారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా వేనారెడ్డి నియామకం

- కొప్పుల వేనారెడ్డికి ఘన స్వాగతం
- రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు వేనారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

కొప్పుల వేనారెడ్డి సూర్యాపేట రాజకీయాల్లో కీలకంగా నిలిచిన నేతగా మరో ఘట్టాన్ని అధిరోహించారు. నాలుగు దశాబ్దాలుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి నీడగా, కుడి భుజంగా ఉన్న ఆయన, తాజాగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని ఆయన అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సన్మానించారు. 1985లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి దామోదర్‌రెడ్డి ఎమ్మెల్యేగా మొట్ట మొదటిసారిగా గెలిచినప్పటి నుండి ప్రస్తుతం వరకు దామన్నను వీడకుండా జిల్లా రాజకీయాల్లో కీలకమైన స్థానాన్ని వేనారెడ్డి పొందారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో కీలకమైన ఘట్టాలను ఎదుర్కొంటూ, దామన్న నాయకత్వానికి తగిన విధంగా సేవలందించారు.దామన్న కూడా ఆయన్ని "వేణా" అంటూ ముద్దుగా పిలిచేవారు. దామన్న ఎటూ వెళ్లిన ప్రతి చోట వేనారెడ్డి ఉండేవారు. తుంగతుర్తి, సూర్యాపేట లను రెండు కళ్ళు గా భావించే దామన్న కు ఈ నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరినీ పెరు పెట్టి పిలిచే స్థాయిలో ఉండే వేనారెడ్డి ఆపదలో కార్యకర్తలకు నేనున్నానంటూ అండగా ఉండేవారు. దామన్న నే సరస్వంగా భావించి ఆయన వెంట నడిచిన 40 సంవత్సరాల రాజకీయ ప్రయాణంలో ఆయన ఎలాంటి పదవులు పొందలేదు.మొట్టమొదటి సారిగా ఆయన దామన్న సిఫార్సుతో మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పదవి పొందారు.నియామకం చేపట్టిన అనంతరం ఆయన శనివారం జిల్లా కేంద్రానికి వచ్చి నేరుగా దామోదర్ రెడ్డి వద్దకు వెళ్ళి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేస్తూ దామన్న, సర్వోత్తమ్ రెడ్డి, వేనారెడ్డి, పోతు భాస్కర్ లకు స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా పట్టణంలో వివిధ ప్రదేశాల్లో సంబరాలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, రైతులు, యువకులు ఆయనను అభినందించేందుకు జిల్లా పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. అనుచరులు, అభిమానులు ఆయన కు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇప్పటి వరకు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆశించారు.కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువురు నేతలు ఆయనపై విశ్వాసం ఉంచుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వేనారెడ్డిని ఆశీర్వదించిన అభిమానులు, ఆయన నాయకత్వంలో మార్కెట్ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో మార్కెట్ కమిటీ మరింత బలోపేతం అవుతుందని, రైతులకు అండగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వేడుకలు సూర్యాపేటలో రాజకీయంగా ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించాయి. ఆయనకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి రావడం గర్వించదగిన విషయం అని అనేక మంది అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కొప్పుల వేనారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి లకు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, రైతులకు సహాయపడేలా పలు కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించి, వ్యవసాయ ఉత్పత్తులకు సముచిత ధర అందించే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.రైతుల అభ్యున్నతి కోసం సమర్థవంతమైన కార్యక్రమాలు చేపడతానని స్పష్టం చేశారు. వ్యవసాయ మార్కెట్‌లో సదుపాయాల పెంపు, ధరల నియంత్రణ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమయానికి పార్టీకి అంకితభావంతో పనిచేసే వేనారెడ్డికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి లభించడంఆయన అనుచరుల్లో ఆనందోత్సాహాలను రేపింది. రాజకీయ ప్రయా ణంలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, మరింత విజయవంతం కావాలని కోరుకుంటూ కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.

జర్మనీలోని తెలంగాణ నివాసితులను కనెక్ట్ అవ్వడానికి వెబ్‌సైట్ ఒక వేదిక

- తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

జర్మనీలోని తెలంగాణ నివాసితులు కనెక్ట్ అవ్వడానికి కొత్త వెబ్‌సైట్ ఒక వేదికగా పని చేస్తుందని, అలాగే జర్మనీకి వెళ్లే విద్యార్థులు, నిపుణులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా శనివారం బెర్లిన్‌లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీ వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2016లో స్థాపించబడిన ఈ అసోసియేషన్, జర్మనీలోని ప్రముఖ డయాస్పోరా సంస్థలలో ఒకటి అని పేర్కొన్నారు. ఇది వివిధ ప్రాంతాలలోని తెలంగాణ వాదులను ఏకం చేస్తుందన్నారు. ఇది సాంస్కృతిక నిబంధనలు ,ఆచరణాత్మక సమాచారంతో సహా జర్మన్ జీవితంపై అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. అదనంగా తెలంగాణ టూరిజం పోర్టల్‌ను నిర్వహిస్తుందని చెప్పారు.ఇది జర్మన్ సందర్శకులకు రాష్ట్ర గొప్ప వారసత్వం పర్యాటక సామర్థ్యాన్ని అన్వేషించడానికి వీలు కల్పిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఏఐ,ఐవోటి, డిజిటల్ వ్యవసాయం ,విత్తన రంగ అభివృద్ధిలో కృషి మరువలేనిదని కొనియాడారు. తాగునీటి ప్రాజెక్టులతో సహా తెలంగాణ దీర్ఘకాలిక ఇండో-జర్మన్ వాటర్‌షెడ్ అభివృద్ధి చొరవలను గురించి ఆయన వివరించారు. భవిష్యత్ అభివృద్ధి-ఆధారిత ప్రాజెక్టులను ప్రోత్సహించడంలో ఈ భాగస్వామ్యం పాత్రను పునరుద్ఘాటించారు. గత మూడు సంవత్సరాలుగా బెర్లిన్‌లోని అంతర్జాతీయ పర్యాటక వేదికలలో ముఖ్యంగా బతుకమ్మ వేడుకలు ఇతర ప్రదర్శనల ద్వారా ఐటీబీ బెర్లిన్‌లో తెలంగాణ సంస్కృతినిప్రోత్సహించడంలో తెలంగాణ ప్రవాసుల చురుకైన పాత్రను ఆయన కొనియాడారు. వారి ప్రయత్నాలు ప్రపంచ వేదికపై తెలంగాణ ఉనికిని గణనీయంగా బలోపేతం చేశాయన్నారు. అంతర్జాతీయంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించడంలో వారి సహకారాలు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రఘు చలిగంటి, ఉపాధ్యక్షుడు వెంకట్ రమణ బోయిన్‌పల్లి, జనరల్ సెక్రటరీ అలేఖ్య భోగా,ఆఫీస్ బేరర్లు రేవన్ ఆండే, నరేష్ ఘౌటం, నటేష్ చెట్టి , తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీలోని ఇతర ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

మహిళల సాధికారతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అభినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీలో వివిధ హోదాలో పనిచేసిన మహిళా నాయకురాలను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వారు మాట్లాడారు. సృష్టికి మూలం, జగతికి ఆధారమైన మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. జిల్లాలో మహిళ నాయకత్వాన్ని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎంతగానో ప్రోత్సహించారని గుర్తు చేశారు. మహిళలకు పార్టీ పదవులు, ప్రజా ప్రతినిధులుగా అనేక అవకాశాలు కల్పించి వారిని ముందుకు నడిపించారని చెప్పారు. మహిళలు విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో ముందుకు సాగాలని కోరారు. రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ విభాగం మహిళ నాయకురాళ్లను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధా కిషన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజత్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్, వేములకొండ పద్మ నిఖిలాదిలిప్ రెడ్డి, దివ్య, శ్రావ్యారెడ్డి,మాజీ కౌన్సిలర్లు రేణుక రాజేందర్, రాధిక రమేష్, లక్ష్మీ మకట్ లాల్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరుబాటను విజయవంతం చేయాలి

- కొలిశెట్టి యాదగిరిరావు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు



నవతెలంగాణ-నూతనకల్

జిల్లాలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ఆ పార్టీ మండల నాయకులు తొట్ల అచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలలో ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.హామీలు కాక ప్రజలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలను ప్రభుత్వ అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే విధంగా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి నెల చివరి వరకు ప్రతి గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించి వ్యక్తిగతంగా దరఖాస్తులను అధికారులకు అందజేయాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు కూడా రైతు భరోసా , సన్నధాన్యం బోనసులు చెల్లించనందున రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువ ఆయకట్టు కింద రైతులు వేలాది రూపాయలు ఖర్చుపెట్టి నాట్లు వేసి ఉన్నారని నీళ్ల సక్రమంగా రాక పొలాలు ఎండిపోతున్నాయని పొట్ట దశలో ఉన్న పొలాలను కాపాడటానికి సత్వరమే శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు అందించాలని డిమాండ్ చేశారు .ఎండి పోయిన పొలాలను క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రం నుండి వెంకేపల్లి వరకు రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంచాలని అన్నారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట నిర్వహించి గ్రామ గ్రామాన సర్వేలు చేసి సమర్పించి ఈనెల 17 18 తేదీలలో తాసిల్దార్ కార్యాలయం ముందు, 26వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ప్రజలు తమ వ్యక్తిగతంగా దరఖాస్తులను అందజేస్తాం అని పేర్కొన్నారు ఈ సమావేశంలో మండలం కార్యదర్శి కందాల శంకర్ రెడ్డిగారు మండల కమిటీ సభ్యులు బొజ్జ శీను తోట్ల లింగయ్య కూసు సైదులు ఉప్పుల పరమేష్ బతుల తిరుమలేష్ బొజ్జ విజయ్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి బాణాల విజయ్ కృష్ణ రెడ్డి బోనగిరి శ్రీకాంత్ ఎర్ర ఉప్పల్ రెడ్డి పులుసు జనార్ధన్ పంతం వెంకన్న ఇరుగు రమేష్ సామ వెంకటరెడ్డి అలిపురం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాధవరంలో క్రీడల పోటీలు

నవతెలంగాణ-మునగాల

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మాధవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం హెల్త్, అంగన్వాడీ, ఆశా, ఈజీఎస్, గ్రామ మాజీ సర్పంచ్, ఏపీఓ, పంచాయతీ సెక్రెటరీలను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, ఏపీఓ శైలజ, పంచాయతీ ప్రత్యేకఅధికారి విజయ్‌కుమార్, సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తిరుమలగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవంపురస్క రించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవ సాయ మార్కెట్‌లో పని చేస్తున్న మహిళా కార్మికు లందరినీ మహిళా దినోత్సవం సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలందరికీ శాలువాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి చైర్మన్ ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, పిఎసిఎస్ సొసైటీ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్, మమ్మద్ ఆఫీజ్, దొడ్డ రమేష్, ఆంగోతు రాములు నాయక్, గాదరబోయిన ఉప్పలయ్య, రవి, ఎల్సోజు నవీన్, సోమయ్య, యస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రాజు, సుధాకర్ నాయక్, రాములు నాయక్, సైదా నాయక్, భీమా నాయక్, హమాలీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు చట్టాలు ఉన్నాయి

నవతెలంగాణ-కోదాడటౌన్

మహిళల రక్షణకు చట్టాలు ఉన్నాయని, మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్,జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కోర్టు హాలులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో వారు మాట్లాడారు. మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్ కె.మూర్తి అధ్యక్షతన జూనియర్ సివిల్ జడ్జి భవ్యకు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్ కే మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు,సెక్రెటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ధనలక్ష్మి హేమలత రమాదేవి రజని బాదేదుర్గ,శిల్ప, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాలనర్సయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

నిత్యం సవాళ్లతో కూడుకున్న పోలీసు శాఖలో మహిళా ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని కోదాడ పట్టణ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టౌన్ బ్రాంచి మేనేజర్ కారిలాల్ పటేల్ అన్నారు. మహిళలు పోలీసుశాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ఎదగాలన్నారు.మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వంశీకృష్ణ, క్యాష్ ఆఫీసర్ నందనరెడ్డి, ముడియాల భరత్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా కోదాడ పట్టణంలోని ప్రభుత్వరంగ బ్యాంక్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బ్రాంచ్ మేనేజర్ సంపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా ఖాతాదారులను, సమాజంలో ప్రజలకు సేవ చేసే మహిళలను గుర్తించి శాలువాతో ఘనంగా సన్మానించి బహుమతులను అందజేశారు. మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లర్కు ప్రసన్న బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్లో జరిగిన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా శ్రామికమహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు కల్పించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు మహిళా సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి కుక్కడ పునలిని, పద్మవిమల,ఝాన్సీ, పుష్ప మేరీ, షేక్ రజీమునిషా తదితరులు పాల్గొన్నారు.మండలంలోని కూచిపూడి గ్రామంలో కూచిపూడి యువరాజ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి హాజరై మాట్లాడార్డ్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళా మణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, ముత్యంసతీష్, గోపి, సతీష్, విజయలక్ష్మీ, పద్మ, నాగమణి, స్పందన, రమాదేవి, ఆదిలక్ష్మి, సోమేశ్వరి, త్రివేణి, దుర్గా, కూచిపూడి యువరాజ్యం సభ్యులు పాల్గొన్నారు.

చిలుకూరు: మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటుగా సమానంగా రాణిస్తున్నారని చిలుకూరు ఎస్ఐ సురభి రాంబాబు గౌడ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులకంటే సమానంగాకాకుండా పై చేయి సాధిస్తున్నారన్నారు. ఈ కోవలోనే చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ జ్యోతి కానిస్టేబుల్‌గా గౌతమి, విజయలక్ష్మి, హారికలు పురుషుల కానిస్టేబుల్‌తో పాటుగా సమానంగా వీధి నిర్వహణలో ఉంటున్నారున్నారు. మహిళా కానిస్టేబుళ్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: పట్టణంలోని అమరవీరుల భవనంలో సీపీఐ(ఎం), ఐద్వాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మహిళలను శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి గౌరవంగా జీవించడం మా హక్కు అనే అంశంపై మాట్లాడారు.



కోదాడటౌన్....



హుజూర్‌నగర్‌టౌన్:

ఇందిరాల త్రివేణి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు, ఐద్వా నాయకులు నర్సింగ్ లింగమ్మ,ఇందిరా లక్ష్మి,ఇందిరాల ఆదిలక్ష్మి, పులిచింతల లక్ష్మమ్మ, ప్రజాసంఘాల నాయకులు శ్రీను, పాశం వెంకటనా రాయణ,తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, రేపాకుల మురళి,జక్కుల వెంకటేశ్వర్లు, శీలం వెంకన్న,పంగ వెంకటి,గణపవరపు శ్రీను, ఝాన్సీ, గణపవరపు ముసలప్ప,ప్రియాంక, పురుషోత్తం, రామనర్సమ్మ, గమ్మ, పాపమ్మ, సయమ్మ, సుభద్ర, కోటమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంను పురస్కరించుకొని హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామంలో సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, వ్యవసాయ కూలీలు సీకూరి నాగేంద్రమమ్మ, చందాల వాణి, అన్నపునేని శోభారాణి, మండవ నాగమణి, సైదమ్మ లక్ష్మీ, ఝాన్సీ, ప్రజా సంఘాల నాయకులు, అధ్యక్షులు సిద్దిల వెంకటయ్య, ప్రజాసంఘం చీకూరు తిరుపయ్య, పిన్నపురెడ్డివెంకటరెడ్డి, చందాలభిక్షం, షేక్‌సైదా, ఎల్లంశెట్టి వీరస్వామి, మాడూరినర్సింహాచారి, నెట్టె వెంకటేశ్వర్లు, ఆవుల సైదులు, అంజయ్య పాల్గొన్నారు.

చింతలపాలెం: మేళ్లచెరువు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళలు మరియమ్మ, నాగేంద్రమ్మను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టేపు సైదులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం.అశోక్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బి.ఆదినారాయణ, మహిళా సంఘం మండల నాయకులు ఉప్పలమ్మ మరియమ్మ కుమారి, సైదమ్మ, పద్మ, నాగేంద్రమ్మ, ఎం.సైదులు, చంద్రయ్య, తదిరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, గోపిరెడ్డి, శివారెడ్డి, తస్నీరు శ్రీను, మోర్తాల నాగిరెడ్డి, దొంగల సైదులు, చింతిర్యాల భిక్షం, మహిళలు విజయమ్మ.వెంకటమ్మ, కోటమ్మ, భవాని, శ్రీలత, రాములమ్మ, రాజ్యలక్ష్మి, పుల్లమ్మ పాల్గొన్నారు.

మహిళల కు స్వేచ్ఛ సమానత్వం కావాలి

మునగాల: మహిళలు స్వేచ్ఛ సమానత్వం కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మీ అన్నారు. మండల కేంద్రంలో ఐద్వా మండల క మిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'గౌరవంగా జీవించడం మాహక్కు"అనే అంశంపై నిర్వహించిన సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ భారత పాలకవర్గాలు పెట్టుబడిదారులు అవలంబిస్తున్న విధానాల వలన నిరుపేదలకు పూట గడవని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా మండల అధ్యక్షురాలు మంగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఖాజాబీ, వెంకటకోటమ్మ, చంద్రకళ, విజయలక్ష్మి, మైసమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : మానవజాతి మునగడకు ప్రాణం పోసింది మగువే సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రేణుక, సుంకరి, ప్రదీప్ ,చుట్టుకొండ సంధ్య సత్యవతి, కవిత పాల్గొన్నారు.

మఠంపల్లి: ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శఅంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం అధ్యక్షురాలు కుక్కడపు సంధ్యారాణి, ఉపాధ్యక్షులు వంగవీటి భూలక్ష్మి కార్యదర్శి కొత్త శ్యామల, సభ్యులు కండే జ్యోతి, వంగవీటి సుజాత,బండారు లక్ష్మమ్మ చీదేళ్ల సుధా ,చీదెళ్ళ కుమారి, వెచ్చా పావని, గజవల్లి అమృత, అత్తూరి నాగేశ్వరి, తొండపు పద్మ,వేముల ఆదిలక్ష్మి,కోత్తా నాగలక్ష్మి,అరవపల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని సామాజికంగా ఆర్థికంగా బలపడాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు.గరిడేపల్లి గ్రామపంచాయతీలో మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్, ఏపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, కస్తూర్బా పాఠశాల పీఈటీ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, వీవోఏలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా మహిళా కార్మికులకు భద్రత కల్పించే విషయంలో పాలకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఐటియు అనుబంధ సంస్థ అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం గరిడేపల్లి పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. మండలంలోని రేగుల గడ్డ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మహిళ కార్మికులు వెంకటమ్మ, లక్ష్మి, శ్రీదేవి, వీరమ్మ, కళ్యాణి, భద్రమ్మ, భూలక్ష్మి స్వప్న, పాషా, నాగుల్ మీరా, మస్తాన్ పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని జానపహాడ్ గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళా గ్రూప్ లీడర్ ఉమాదేవిని, అంగన్వాడీ టీచర్స్ వసుంధర నిర్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మాజీ జెడ్పీటీసీ మోతిలాల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి ,గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు కూరపాటి కోటయ్య బీసీ సెల్ నాగయ్య, యూత్ కాంగ్రెస్ వెచ్చలా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు గొర్ల పద్మ ,ముక్కెర్ల అండాలు, కల్లెం స్వాతి,మహమ్మద్ రిజ్వానాలను పూల మాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ మహిళలందరికీ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు రాబోయే రోజుల్లో మహిళలు రాజకీయాలతో పాటు అన్ని విభాగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్‌బాబా,యువజన విభాగం అధ్యక్షుడు ముక్కర్ల సతీష్‌యాదవ్, నాయకులు షేక్ దావూద్, ఎండి యాకూబ్,వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం చౌటుప్పల్ కోర్టు ఆవరణలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవిని న్యాయవాదులు ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, కోశాధికారి మహిపాల్‌రెడ్డి, అల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు తడక మోహన్, బాల్యం వెంకటాచలపతి, కానుగుల వెంకటయ్య, పాల పరమేశ్, చామట్ల జంగయ్య జ్యోతి, దేశబోయిన శ్రీశైలం పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం పునర్‌ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే.కావున ఈ నెల 10వ తేదీన ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ హను మంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి వివిధ సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

ప్లాస్టిక్ రహిత కాలనీగా తీర్చిదిద్దుకుందాం

నవతెలంగాణ-భువనగిరి

ప్లాస్టిక్ రహిత కాలనీగా తీర్చిదిద్దుకుందామని స్నిగ్ధ కాలనీ హౌసింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం కాలనీ కమ్యూనిటీహాల్ లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలను చిన్నారులకు తెలియజేయాల్సిన ఉద్దేశంతో మార్చి 14వ తారీకు కాలనీలోని చిన్నారులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్లాస్టిక్ రహిత కాలనీగా తీర్చిదిద్దాలని సదుద్దేశంతో సామాజికవేత్త విశ్రాంత ఉపాధ్యాయులు వెల్లంకి పురుషోత్తంరెడ్డి రూ. 50వేలు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత కాలనీగా తీర్చిదిద్దు కుందామని కాలనీ కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రఘుపతి, కోశాధికారి వెల్లంకి పురుషోత్తంరెడ్డి,సభ్యులు వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రత్న బాలరాజు పాల్గొన్నారు.

30 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి


పోచంపల్లి మండల కేంద్రంలో 30 పడకల కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.



శనివారం పోచంపల్లి మండలకేంద్రంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒక్కరు మాత్రమే మెడికల్ ఆఫీసర్‌గా పోస్టింగ్ ఉండడంతో ప్రజలు వైద్యం పూర్తిస్థాయిలో అందుకోలేక పోతున్నారన్నారు. అదనంగా ఇద్దరూ మెడికల్ ఆఫీసర్లను నియమించాలని డిమాండ్ చేశారు. 24 గంటలు వైద్యం అందుబాటులో లేదని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ పోస్టింగ్ నియమించాలని కోరారు.ఈ సర్వేలో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేసి 30 పడకల ఆస్పత్రిగా ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక జగన్,మంచాల మధు, లక్ష్మీపతి, బుగ్గ లక్ష్మయ్య. యాదగిరి, చిన్నపాక సన్ని, దేవిగారి మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని నీర్నెముల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో 1999 నుండి 2006 సంవత్సరాల కాలంలో 1 నుండి ఏడవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఎంజీ గార్డెన్‌లో నిర్వహించారు.19 ఏండ్ల తర్వాత చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. నాడు విద్యార్థులు నేర్పిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వెంకన్న, రాణి, శారదా, రూప, ఝాన్సీ, భాస్కరాచారీలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికితీస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కీడాకారులలో నైపు ణ్యాన్ని వెలికితీస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు అభినందనీయులని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ,కళాశాలలో వ్యాయామ రిటైర్డ్ ఉపాధ్యాయులు పూలనాగయ్యను మహిళా ఉపాధ్యాయులు శాలు వాలతో ఘనంగా సన్మానిం చారు.ఆర్‌పీఆర్‌పీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ సభాధ్యక్షత వహించారు. మహిళల ప్రాధాన్యత విద్యార్థిని, విద్యార్థుల కార్యాచరణ అంశాల గురించి వివరించారు. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూలనాగయ్య మాట్లాడుతూ క్లబ్ యొక్క, క్రీడా సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల నిర్వహణ వివరాలు తెలిపారు. తెలంగాణ భాష అభివృద్ధి బాధ్యులు చింతకింది కృష్ణ, రిటేడ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, కాంగ్రెస్ నాయకులు ఎజాజ్, ఉపాధ్యాయులు గంగాధరి శ్రావణ్, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూలచంద్రకుమార్, సభ్యులు యాట సందీప్, కళాశాల మహిళా ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులు చైతన్యగీతాలు పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు అనంతరం విద్యార్థులకు టై బ్యాడ్జీలు అందజేశారు.



పాల రైతుల మహా ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బొమ్మలరామారం

పాల సహకార సంఘాల వద్ద పాల రైతుల ధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా కమిటీ సభ్యులు ర్యాకలశ్రీశైలం అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మదర్‌డెయిరీకి చెందిన పాల రైతులకు 6పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని,విజయడెయిరీకి చెందిన పాల రైతులకు అక్టోబర్,నవంబర్, ఫిబ్రవరికి సంబంధించిన 2 బిల్లులు మొత్తం 4 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పెండింగ్ పాలబిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. మదర్‌డెయిరీ సంస్థ ఆస్తులను అమ్మడాన్ని రైతుసంఘం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.మార్చి 11న భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పాల రైతులధర్నాలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ గ్రామాలలో జరిగిన పాల రైతుల నిరసన కార్యక్రమాలలో గ్రామచైర్మెన్ బండ లక్ష్మి శ్రీశైలం,ముద్దం పెంటమ్మ, గాదిరెడ్డి మౌనిక, సపత్ విజయ, కరుణాకర్, ఈదుల కంటి మహేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.



ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

చారిత్రిక చరిత్ర కలిగిన ఇంద్రపాలనగరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహమ్మద్ జహంగీర్ ప్రభుత్వాన్ని కోరారు. ఐఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై పరిశీలన



రామన్నపేటలో..

చేశారు. అనంతరం నిజాంకాలం నాటి ఆసిఫ్‌నహార్ కాల్వపై పెద్ద చెరువు కు 120 ఏండ్ల నాటి కత్వను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఇంద్రపాలనగరంలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన ఆసీఫ్ నహర్ కాల్వ బిడ్జి, కత్వతూములను మరమ్మతు చేసి, నూతన కత్వను నిర్మించాలని డిమాండ్ చేశారు. గత 120 ఏళ్ళ క్రితం నిర్మించిన పాతకాలం నాటి వంతెనకు నిర్మించిన తూములు శిథిలావస్థకు చేరి రైతాంగం, మత్స్యకారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. వేలాది ఎకరాలకు సాగు నీరందించే కాల్వ పట్ల ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం తగదన్నారు. చరిత్రలో ఇంద్రపాలనగరానికి ప్రత్యేకత ఉన్నదని, విష్ణుకుండీలు రాజధానిగా చేసుకొని పరిపాలించారన్నారు. స్థానిక పాలకేంద్రం వద్ద పాడి రైతులతో మాట్లాడి మదర్‌డెయిరీ ఆస్తులను కాపాడాలని, పెండింగ్ పాలబిల్లులను విడుదల చేయాలని 11న నిర్వహించే కలెక్టరేట్ ముందు ధర్నాకు రైతులు అధికసంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలి, శాఖ కార్యదర్శి గన్నేబోయిన శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొంగరి నర్సింహా, కంటేశ్వర్ రమేష్, రాధారపు మల్లేశం, వెలకుర్తి జానాచారి, బోనగిరి శ్రీనివాస్, కొమ్మగోని అశోక్,నాగు నర్సింహా, మత్యకారులు పబ్బు మల్లేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన వరిపంటకు ఎకరానికి రూ.25 వేల పరిహారమివ్వాలి
ఎండిపోయిన పంట పొలాలను అధికారులు పరిశీలించాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్ :జిల్లావ్యాప్తంగా ఎండిపోయిన వరిపంట పొలాలను సంబంధిత అధికారులు పరిశీలించి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం రైతులకు చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివాంం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాలనర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడారు.ఎండలు తీవ్రం కావడంతో జిల్లాలో చాలా గ్రామాల్లో రైతులు నాటుపెట్టిన ఎకరాల కొద్దిగా వరి పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక్కో రైతు ఎకరానికి రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టి బోర్ల కింద, బావుల కింద వరినాటు పెడితే నీళ్లు తగ్గి వరి ఎండిపోవడంతో రైతులు పెద్దఎత్తున ఆందోళన చెందుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వము అన్ని గ్రామాలను పర్యటించి ఎండిన పొలాలను పరిశీలన చేసి వారికి ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సూచించారు. రానున్న బడ్జెట్‌లో బస్వాపురం ప్రాజెక్టుకు రూ.350 కోట్లు కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలోని సగం మండలాల్లో రైతాంగానికి సాగు నీరు సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాల్లో, పట్టణాల్లో పేరుకపోయినా మౌలిక సమస్యలతో పాటు, ఇండ్లు, స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని 17 మండల తహశీల్దార్ కార్యాలయల ముందు



భువనగిరిలో..

ఈనెల 27,28, 29వ తేదీలలో నిర్వహిస్తున్న 'మహా ధర్నా'లో కూడా ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , పాండాలమైసయ్య, మోటె ఎల్లయ్య కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, వడపర్తి శాఖ కార్యదర్శి పాండాల అంజయ్య నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఈ ప్రాంత రైతాంగానికి సాగు,తాగునీరందించేందుకు నిర్మించనున్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నీరందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జాంగిర్ కోరారు.శనివారం మండలంలోని గుజ్జ గ్రామంలో పిట్ట రాములు అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో రైతులు సాగు చేసిన వరి చేలు ఎండిపోయి పశువుల మేతగా మారిపోతున్నాయన్నారు.రైతులకు మేము ఉన్నామనే ధైర్యం చెప్పడంలో ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యేలు ఎండిన పంటపొలాలను పరిశీలించిన దాఖలాల్లేవన్నారు.వెంటనే ఎండిన వరి పంటను అధికారులు సందర్శించి ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ ప్రాంతానికి మూసీజలాలు సురక్షితం కాకపోయినప్పటికీ ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న కృష్ణాజలాల రాక ఆలస్యం అవుతున్నందునే రైతులు మూసీ జలాల ప్రయత్నం చేస్తున్నారన్నారు.డిండి ప్రాజెక్టుకు ఈ మధ్య ప్రభుత్వం రూ.1886 కోట్లు మంజూరు చేసినట్లు చెప్తున్నారు కానీ నిధులు విడుదల చేయలేదన్నారు.వెంటనే నిధులు విడుదల చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు. నారాయణపురం మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు మంజూరు చేసిన నిధులకు టెండర్ పెట్టి వెంటనే సాగునీరు పనులు త్వరితగతిన చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్ల సౌకర్యం లేని గ్రామాలకు రోడ్లు నిర్మించాలన్నారు.రైతుల భూ సమస్యలు పరిష్కరి ంచాలన్నారు.ప్రభుత్వాలు ఎన్నికల ముందు భూమిలేని పేదవారికి మిగులు భూములు పంచుతామని చెప్పి ఎన్నికల తర్వాత పేదలను మరిచిందన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలని కోరారు.ప్రతి గ్రామంలో నిరసనలు చేయాలని, సీపీఐ(ఎం) చేపట్టిన ప్రజాసమస్యలపై పోరుబాటను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ,మండల కమిటీ సభ్యులు చాడనరసింహ,బద్దుల వెంకటేష్,కర్తాల బిక్షం,కుకుడాల మంగమ్మ, కుక్కల అంజయ్య,వెలిజాల గోపిక, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన పభుత్వం

- జిల్లా ఉపాధ్యక్షుడు కోట రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం ఎన్నికల ముందు అనేక. వాగ్దానాలు ఆశ చూపి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు విస్మరించిందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటా రామచంద్రారెడ్డి విమర్శించారు.శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో హామీల పేరుతో అధికారంలోకి వచ్చి నేడు రైతు సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వమని అన్నారు ఇప్పటికే అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన రైతులకు రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు రైతు భరోసా పేరుతో ఇస్తామని చెప్పి నేటి వరకు రైతు భరోసా కల్పించకుండా నెలలు గడుస్తున్న.కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రైతులకు రైతు భరోసా చెల్లించాలని రైతంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే మూసి బిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండడం ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. మూసీబిడ్జి నిర్మాణపనులను వెంటనే పూర్తిచేసి ప్రయాణికులకు రవాణా సదుపాయం కల్పించాలని కోరారు.రోడ్లకు మరమత్తులు చేపట్టాలని కోరుతూ ఈనెల 26వ తేదీన జరిగే పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మంచాల మధు రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పాండురెడ్డి, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడ స్త్రీలు పూజించబడతారో అక్కడే సమాజాభివృద్ధి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎక్కడైతే స్త్రీలు పూజించబడతారో..అక్కడే సమాజాభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని శనివారం తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ పాటశాలలో, మహిళ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలను సన్మానించి, కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను గౌరవించడం అంటే మన తల్లులను మనం సన్మానించుకోవడమన్నారు.ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు.ప్రతి మహిళను లక్షాధికారిని చేయడం కోసం ప్రజా పభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ జనగాం ఉపేందర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎంఏ ఎజాస్, మార్కెట్ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి,రిటైర్డ్ పీఈటీ * పూలనాగయ్య, కూల నరసింహులు, యాదగిరి మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు పొరలసతీష్,మన్నె సంతోష్, కాసుల భాస్కర్, కలకుట్ల లోకేష, మైనార్టీ పాఠశాల, కళాశాల, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలో ఫిబ్రవరి 25న జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్-2025లో వివిధ పాఠశాలల నుండి పాల్గొని తమ ప్రతిభను కనపర్చి విజయం సాధించిన విద్యార్థులకు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా నగదు బహుమతి, మెమోంటోను బహూకరించారు.మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు, వివిధ పాఠశాలల్లో చెందిన ఉపాధ్యాయులకు, మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి మంజుల, ఏకశిల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సి.ఇందిర, ఎవరెస్ట్‌పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత,ప్రథమ బహుమతి ఎ ఆర్యన్,ద్వితీయ బహుమతి పి.రాంచరణ్‌రెడ్డి,తృతీయ బహుమతి సాయి ప్రసన్న బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మైదం భాస్కర్,సంస్థ చైర్మెన్ ఆనంద్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతావత్ కమలాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, జూకంటి సంపత్, సంస్థ సభ్యులు శ్రీకాంత్, ఎం.శ్రీకాంత్, జె.కృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సినో షిప్స్ సంస్థ యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ వారు మహిళలకు నిర్వహిస్తున్న చేనేత శిక్షణ కార్యాలయంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆలేరు మండల కేంద్రంలో శనివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం సతీమణి చింతకింది సువర్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములతిరూపతమ్మ బెతి సౌజన్య సరస్వతి, మమత, మాధవి, బాబిత, రమ్య,లావణ్య,కావ్య,వనిత,స్వాతి,వారి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.తెలంగాణ మహిళా సమాఖ్య ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఆలేరులో ఆర్యవైశ్య భవన్లో నిర్వహించారు.మాటూరు జానమ్మ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మహిళలకు జరుగుతున్న పరిణామాల మీద డాక్టర్ వనిజ ,మమత మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ , పోతు ప్రవీణ్, చింతల నీలమ్మ సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, జాంగిరిబి , ఆలేటి పూలమ్మ మంజుల ,సంధ్య, భవాని, బుచ్చిగారి యాదమ్మ, మౌనిక, రేణుక ,నాగమణి, సంధ్య , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, వివిధ రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి ఇవ్వాలని



భువనగిరిలో...

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శానిటేషన్ కార్మికులకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే జిల్లా అధికారులు దీనిపై స్పందించి ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, నాయకులు హరీష్, నెహాల్, ఫయాజ్, జావీద్ పాల్గొన్నారు.

మహిళా చట్టాల అమలు కోసం పోరాడాలి

మహిళా చట్టాల అమలుకోసం పోరాడాలని న్యాయవాది రేణుక అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని స్వర్ణకార వీధిలో మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జెండాను ఆమె ఎగురవేసి మాట్లాడారు.పేద దిగువ మధ్య తరగతి కుటుంబాలలో ప్రతి వ్యక్తి ఏదో ఒక పని చేస్తే తప్ప కుటుంబం గడువని అనివార్యపరిస్థితుల్లో మహిళలందరూ మనుగడ కోసం వివిధ రకాల శ్రమలు, ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.వ్యవసాయ రంగంలో వివిధ పరిశ్రమల్లో షాపింగ్ మాల్స్‌లో ప్రభుత్వ రంగంలోని వివిధ విభాగాల్లో విద్యా వైద్యం వంటి సేవారంగాల్లో ఐటీ రంగంలో వివిధ స్థాయిల్లో మహిళలు పనిచేస్తున్నారని తెలియజేశారు. అనంతరం ఆమెను మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో సన్మాని ంచారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు బబ్బురిఅంజమ్మ పుల్లూరి పద్మ, చిక్క ఉమా, ఎర్ర అనూష, దాసరిరాణి, తుమ్మలకస్తూరి, తస్లీమాషాహిన్, నజ్మా సుల్తానా, నూరిన్‌ఇన్నిసా, దిండిగల్ రుక్మిణి పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని స్థానిక మహిళా గిరిజన కళాశాల హాస్టల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.భువనగిరిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న డి ,ఎల్లమ్మ, రిటైర్డ్ టీచర్ మరియమ్మ, రెడ్‌క్రాస్ సొసైటీలో సేవలందిస్తున్న రాంబాయిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ పట్టణ శాఖ చైర్మెన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి,పట్టణ శాఖ వైస్‌చైర్మెన్ మల్లేష్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆన్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్‌సజావుద్దీన్,సీహెచ్.చంద్రశేఖర్, బండారు రవివర్ధన్, బాలేశ్వర్ పాల్గొన్నారు.

మహిళలు లేనిదే సృష్టి లేదని డాక్టర్ సురేష్ కుమార్ మహిళా శక్తిని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శ్రామిక మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు మహిళలకు పనిభారం తగ్గించాలని , కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన రోజు మహిళా దినోత్సవం అని మహిళల పై పని భారాన్ని తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళా హక్కులకోసం పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, మాయకృష్ణ, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలివేరు రామ కుమారి,గ్రామపంచాయితీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్టయాదమ్మ,ఆశా యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు రంగ సంతోష, కోశాధికారి పుష్ప, నాయకులు జ్యోతి, సైదమ్మ, మంగమ్మ, నాగమణి పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె స్వాములు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నకిరేకంటి రాము, హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బూడిద భిక్షం, గ్రామపంచాయతీ శ్రామిక మహిళా కార్మికులు కాడ యాదమ్మ,గాదె మంగమ్మ, నకిరేకంటి వసంత, జోగు లక్ష్మినకిరేకంటి ప్రమీల, కొమ్ము లక్ష్మమ్మ కొమ్ము కవిత, పద్దల ధనమ్మ, గాదె భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : మహిళలు లేనిదే సమాజం లేదని, నేటి సమాజంలో మహిళలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కనిపిస్తున్నాయని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు అన్నారు. భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అదేవిధంగా అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్పివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు , హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని మహిళా కూలీల రాష్ట్ర కో- కన్వీనర్ కూకుట్ల చొక్కాకుమారి పిలుపునిచ్చారు.భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశంలో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జి.కవిత, ఆర్.వైష్ణవి, ఎం.లక్ష్మి, కే .ఎల్లమ్మ ఏ.కమలమ్మ, యశోద, ఎం.సుజాత, యం.పోచమ్మ ఆర్.లక్ష్మి డి.కలమ్మ, కే.లక్ష్మి, పి .గోదావరి, పి.భాగ్యమ్మ, జై.పోచమ్మ కావ్య సంతోష,మణెమ్మ, కె.నాగమణి, జి.పద్మ పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంలోని మంగమ్మగూడెం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు



ఆలేరులో...

నిర్వహించారు. అనంతరం విద్యార్థినులచే సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు,స్కిట్, డ్యాన్సులు ప్రదర్శించారు. అనంతరం పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ విజీనాచౌదరి మాట్లాడుతూ: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా చైతన్యానికి,స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీక సరోజినినాయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లత, జూనియర్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి మహిళాఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ మహిళా సంఘం మోటకొండూరు మండలమహిళా సంఘం అధ్యక్షురాలు మంచాల రాధమ్మ ముత్తిరెడ్డిగూడెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ మహిళా సంఘం మండలనాయకులు మంచాల పద్మ, దుశెట్టి అండాలు, మంచాలమాధవి, మంచాల సుగుణ, బండి అనసూయ, మంచాల సువర్ణ,గంధమాల ఇందిరమ్మ ఎండి ఈసుబి, ఆడేపు పద్మ, అనిత ,బల్సాల నరసమ్మ,ఆడెపు లక్ష్మీ పాల్గొన్నారు.అదేవిధంగా మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు తండ కృష్ణగౌడ్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు శాలువాతో సన్మానించారు. మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి, అలేటి నాగరాజు, బాల్ద నర్సింహులు, గడ్డం రమేష్, భూమండ్ల సతీష్,భూమండ్ల మురళి శనిగరం ప్రదీప్, గ్రామస్తులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజపేట : మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు.అనంతరం పారిశుధ్య రంగంలో పనిచేసే మహిళా కార్మికులు భూపతి పూలమ్మ, మోత్కుపల్లి లక్ష్మి మహిళా సమాఖ్య నాయకురాలు భూపతి సునీత,అంగన్వాడీ టీచర్ రాసమల్ల నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం నాగలక్ష్మి,ఆశావర్కర్ మోత్కుపల్లి జ్యోతి లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కమటంసంపత్,జై బీమ్ యువజనసంఘం నాయకుడు భూపతి పరమేష్,మహిళా సంఘాలనేతలు చీరలావణ్య, మోటేకవిత, రావులవిజయ, తాడూరికవిత, వడపర్తి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com



భూగర్భజలాలు అడుగంటిపోతుండడంతో బోరుబావుల్లో నీళ్లు రావడంలేదు. బోర్లు ఆగాగి పోస్తుండడంతో చేతికందే పంటచేలు ఎండిపోతున్నాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు భగీరథ యత్నం చేస్తున్నారు. నీళ్ల ట్యాంకర్లతో నీటిని తెచ్చి వరిచేలకు పెట్టి పంటను కాపాడుకుంటున్నారు.

- అడుగంటిన భూగర్భజలాలు
- కస్తాల గ్రామంలో ఎండిపోయిన వరిచేలు
- ట్యాంకర్లతో పొలాలకు నీళ్లు
- పశువులకు మేతగా వరిచేలు
- ఆగాగి పోస్తున్న బోర్లు
- ఆందోళనలో అన్నదాతలు

పంటను కాపాడుకునేందుకు.. భగీరథ యత్నం

నవతెలంగాణ - చండూరు

మండలంలోని కస్తాల గ్రామంలో వరిచేలు ఎండిపోతున్నాయి. బోర్లు ఎండిపోవడంతో చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంతమంది రైతులు వాటర్ ట్యాంకర్ల ద్వారా రోజు రూ.3000 ఖర్చు చేసి వరి పొలాలకు జీవం పోస్తున్నారు. మరి కొంతమంది రైతులు స్థోమత లేక అరుగాలం పండించిన పంటలను పశువుల మేతకు వదిలేస్తున్నారు. గ్రామంలో సుమారు 100 ఎకరాలకు పైనే వరి చేలు ఎండిపోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరి కొంతమంది రైతులు గతంలో కాకుండా వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తక్కువ గా వరి పంట సాగు చేసినట్లు రైతులు చెబుతున్నారు.

వట్టిపోతున్న బోర్లు

మండలంలో భూగర్భ జలాలు పడిపోతుండటంతో బోరు బావుల్లో నీరు పాతాళానికి చేరింది. నార్లు పోసిన సమయంలో ఓ మోస్తారంగా నీరు పోసిన బోరుబావులు ఇప్పుడు పూర్తిగా ఎండు ముఖం పట్టాయి. బోర్లలో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. గతేడాది నాలుగు ఎకరాలకు పైగా నీరందించిన బోర్లు ఇప్పుడు ఎకరానికి సైతం నీరు సరిపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలు ఎండిపోతుడటంతో రైతులు పెట్టుబడి డబ్బులు ఎలా కట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గుర్తించి నష్టపోయినా రైతులను అనుకోవాలని రైతులు కోరుతున్నారు.



ట్యాంకర్లతో నీళ్లుపెడుతున్న రైతు జాల రాములు, కస్తాల గ్రామం

బోర్లు ఎండిపోవడం తో రెండు ఎకరాల వరి పంటకు రోజుకు 8 ట్యాంకర్లతో తో 10 రోజులుగా నీరు అందిస్తున్నాను. నీరు మరో వారం రోజులు అందిస్తే పంట చేతికి వస్తుంది.



చేతికి వచ్చే సమయంలో ఎండిపోయిన వరి పంటను చూసి చలించిపోయా ... రైతు కట్ట యాదయ్య, కస్తాల గ్రామం

మరో 10 రోజులో పంట చేతికి వచ్చేది. బోరు నీళ్ల రాకపోవడంతో వరి పంటను చూసి చెల్లించి పోయా. 2 బోర్లు ఎండిపోయి,.రెండున్నర ఎకరాల కు ట్యాంకర్ రు.3వేల ఖర్చు చేసి వారం రోజులుగా వరి పంటకు నీరు అందిస్తున్నాను. చేను పొట్ట దశలో ఉంది. మరో వారం రోజులు నీరందిస్తే పంట చేతికి వస్తుంది.



రెండున్నర ఎకరాల్లో పంట ఎండిపోయింది. బొమ్మరబోయిన రమేష్, కస్తాల గ్రామం

రెండున్నర ఎకరాల వరి పంట సాగు చేయగా.. నీరు లేక రెండున్నర పంట ఎండి పోయింది. ఇప్పటికే వరి పంటకు పెట్టుబడి ఎక్కువ పెట్టాను. మరో 15 రోజుల్లో పంట చేతికొచ్చేది. ఇంతలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నాను.



రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం

ఆరుగాలం కష్టించి పండించిన పంట నీళ్ల లేక పోండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. భూగర్భజలాలు అడుగంటడంతో నీరు లేక పంటలు ఎండిపోయాయి. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు పరిశీలించి ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారమందించాలి.

కేసీఆర్‌కు కాళేశ్వరాన్ని అప్పగిస్తే ... మూడు రోజుల్లో నీరు అందిస్తాం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-నూతనకల్

మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టును అప్పగిస్తే మూడు రోజుల్లో ఎండిన పొలాలకు, చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందిస్తామని రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ లు అన్నారు.,,, శనివారం మండలం కేంద్రంలోని ఎండిపోయిన వరి పంటలను, ఎస్సారెస్పీ కాలువలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కాళేశ్వరం నీటిని కాలువల ద్వారా ఈ నియోజకవర్గ చివరి ఆయకట్టువరకు సంవత్సరానికి రెండు పంటలను పండించారని, ఈ సంవత్సరం ఎస్సారెస్పీ ప్రాజెక్టు పూర్తిగా నిండిన కూడా ఎందుకు నీళ్ల ఇవ్వలేకపోతున్నారని ఆక్రమితం చేశారు. కాలేశ్వరం నీటి ద్వారా నే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు, ఈ ప్రాంతంలోని ఇసుక వనరులతో జేబులు నింపుకోవడానికి ప్రాజెక్టులను ఎడారిగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బిఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ ను బదనాం చేయడం కోసం కాలేశ్వరం కూలిందని అసత్య ప్రచారాలు చేస్తూ రైతాంగానికి నీళ్ల ఇవ్వక రైతులను తీవ్రంగా నష్ట పెడుతున్నారని అన్నారు.. ప్రాజెక్టును కెసిఆర్ కి అప్పగిస్తే నీటి శాఖ కు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాంతంలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించడానికి కూడా కాళేశ్వరం సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఎస్సారెస్పీ కాలువలకు నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్ ఎ రజాక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, ప్రధాన కార్యదర్శి సాయిల్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గార్సుల లింగరాజు, బిక్కి బుచ్చయ్య, బత్తుల విద్యాసాగర్, విజయ్, బాణాల సత్యనారాయణరెడ్డి, జక్కి పరమేష్, పంతం ఏకయ్య కొచ్చర్ల బాబు రైతులు సైరాటి వీరారెడ్డి సఫారీ సత్తిరెడ్డి మల్లారెడ్డి సాబది రాజేశ్వరి బద్దం జ్యోతి, లింగారెడ్డి పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ఎదుట మహాధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవ తెలంగాణ -క్లాక్ టవర్

20 ఏళ్లుగా భూమి కొనుగోలు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిన ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని వెంటనే పేదలకు పంపిణీ చేయాలని ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున తెలిపారు. శనివారం నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం పదిహేళ్లగా నిర్లక్ష్యానికి గురిచేసిందని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయలేదని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కలగానే మిగిలిపోయాయని అన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరం దాటినా కనీసం పేదల పక్షాన మాట్లాడే పరిస్థితి లేదని విమర్శించారు కట్టిన ఇండ్లను కూడా పంపిణీ చేయలేని అసమర్ధ పాలకులుగా మారారని అన్నారు. నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రులు స్థానిక మంత్రి కనీసం ప్రజా సమస్యలపై పట్టించుకునే పరిస్థితులు లేవని తెలియజేశారు. ఎన్ని పర్యాయలు ప్రజలు విన్నవించిన ఉలుకు పలుకు లేదన్నారు. ఈనెల 24, 25 తేదీలలో మండల కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు లి28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పేదలతో కలిసి పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారులి జిల్లా కలెక్టర్ గారు స్పందించి మౌలిక సదుపాయాలు మంచినీరు మురికి కాలువలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన నేటికీ అమలకు నోచుకోలేదని అన్నారు. వెంటనే సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ శాఖ కార్యదర్శి మేడి నరసింహ, కాసాని స్వామి, గాదే యాదయ్య, గాదె స్వామి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం ఉద్యమం

ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకట్

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ,మున్సిపాలిటీ,మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేకచట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకట్,జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, జిల్లా అధ్యక్షులు సుర్వంగ ప్రకాష్ డిమాండ్ చేశారు. స్థానికసంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి ఒకటి నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమన్న వారు ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారు.రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్తులు,32 జిల్లా పరిషత్తులు ఉన్నయన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్‌గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేకచట్టాలు చేసి అమలు చేస్తున్నాయన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున పంచాయతీరాజ్ చట్టానికి, మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి,ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018,తెలంగాణ మున్సిపాలిటీచట్టం 2019లలో సవరణలు చేసి, ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు.2025 మార్చి 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంతకాలసేకరణ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొత్త లలిత, శ్రీహరి, పల్లెపాటి మంజుల, సరిత పాల్గొన్నారు.

దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలి

నవతెలంగాణ-మునగాల



మహిళలు అన్ని రంగాల్లో ముందుండి దేశాన్ని అభివృద్ధిపథంలో నడపాలని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ జ్యోతిని సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేడు అంతర్జాతీయంగా మహిళలు పురుషులతో పోటీపడి పనిచేస్తున్నారని గుర్తుచేశారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో రాణించడం అభి నందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు కల్లు శ్రీనివాసరెడ్డి,వెంకటరత్నం, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

డీ-40 కాల్వ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరివ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ జిల్లా పరిధిలో పొట్ట దశకు వచ్చిన వరి పంట పొలాలు ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఉదయసముద్రం రిజర్వాయర్ కింద డీ-40 కాల్వ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరివ్వాలని సీపీఐ(ఎం) సీనియర్ నేత ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మాడుగులపల్లి మండలంలోని ఇందుగుల పరిధిలో మలపరాజుగూడెం లో ఎండిపోయిన వరిచేలను పరిశీలించారు. రైతులు ఎకరానికి రూ.30 వేలు ఖర్చు పెట్టి సాగు చేస్తే దశలో ఉన్న వరి పొలాలను చూసి రైతులు తీవ్రమైన మనస్థాపానికి గురవుతున్నారని తెలిపారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. డీ కాలువ ద్వారా వాటర్ రిలీజ్ పెంచాలని అధికారులకు విన్నవించారు. మాడుగులపల్లి మండల పరిధిలోని కొత్తగూడెం, గుర్రప్పగూడెం, ఇందుగుల, మలపరాజు గూడెం, శీత్య తండా తదితర గ్రామాలకు డీ-40 ద్వారా నీరందక పంట పోలాలన్నీ ఎండిపోయే దశలో ఉన్నయని.. రెండు విడుదలవారీగా నీరు అందించి పొట్ట దశకు వచ్చిన పంట పొలాలను ఎండిపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని, ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, ఇందుగుల మాజీ సర్పంచ్ నగరే కృష్ణయ్య, పుట్ట మధు, ఇనుకుల జానయ్య, ఎన్నికల సైదులు, కాటం వెంకన్న, సకినాల అంజయ్య కాటం భిక్షం, అంజయ్య, శీను, ఎల్లమ్మ కనకమ్మ, జాలకమ్మ, లక్ష్మణ్ ,వెంకటమ్మ వివిధ గ్రామాల రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

జేఎల్ పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



జేఎల్ పోసింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా పోస్టర్‌ను శనివారం క్లాక్‌టవర్ సెంటర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1392 జూనియర్ లెక్చరర్లకు కళాశాలలు కేటాయించారు కానీ అపాయింట్మెంట్ ఆర్డర్లు పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులపై ఇంత నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరం అభ్యర్థులు వాపోతున్నారు. వెంటనే పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, నాయకులు కే.రవీందర్, టాప్రా రాష్ట్ర కమిటీ సభ్యులు కుకుడాల గోవర్ధన్ , జిల్లా ప్రధానకార్యదర్శి పందిరి శ్యాంసుందర్ , జిల్లా కోశాధికారి యండి.అబ్దుల్ ఖాదర్, నల్లగొండ డివిజన్ కార్యదర్శి గుండాల బిక్షమయ్య, జేఎల్ అభ్యర్థులు దాసరి శ్రీరాములు, కే.చంద్రశేఖర్ రెడ్డి,వి.లింగస్వామి, చిరుమర్తి వెంకటేష్, వి. హనుమంతు, యన్.వీరారెడ్డి, ఎండి ఎండి.ఫాతిమా బేగం పాల్గొన్నారు.

ఎకరానికి రూ.25వేల పంట నష్టపరిహారమివ్వాలి

- మదర్‌డెయిరీ, విజయడెయిరీ పాడిరైతుల బిల్లులు వెంటనే చెల్లించాలి
- వారం రోజుల్లో చెల్లించకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తాం
- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ జాతిపిత కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండగల ఉండేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ సరిగా లేకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు.శనివారం ఆయన మండలంలోని హనుమాపురం, మన్నె వారి పంపు, వడపర్తి, చందుపట్ల, బండ సోమవారం, గౌస్ నగర్, ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ఎండిపోయిన పంటపొలాలను జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడపర్తి గ్రామంలో తాగడానికి నీళ్ల లేవని, ఆ గ్రామంలో ఒకపాప స్కూలుకు వెళ్లడం లేదని ఆ స్థాయిలో తాగునీటి సమస్య ఉందని, భువనగిరి నియోజకవర్గంలో సాగునీటి సమస్య ఉందని పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ గవర్నమెంట్ చిత్తశుద్ధి ఉంటే మల్లన్నసాగర్ నుంచి బసవపురం రిజర్వాయర్ నీళ్ల తీసుకువచ్చి నీటిని వదలాలన్నారు. బస్వాపురం ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ ద్వారా నీటిని వదులుతే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. వడపర్తి వద్ద నీటిని విడుదల చేయాలని, వరంగల్ హైవే దీప్తి హెూటల్ వద్ద వెంటనే కాల్వ ను తవి, రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.శామీర్‌పేట వాగు నుంచి కాల్వను తీసుకొచ్చి బునాదికారుల ద్వారా నీళ్ల పారించే అవకాశం ఉందన్నారు. గతంలో కూడా ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకు విలేకరుల సమావేశంలో సూచించినట్లు తెలిపారు. మదర్ డెయిరీ పాలు ఐదు బిల్లులు, విజయడెయిరీ పాడి రైతులకు మూడు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఒకవైపు పంటలు ఎండిపోవడం, మరొకవైపు పాడి రైతుల పాల బిల్లులు సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారం రోజులలో ఈ సమస్యను పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగం పాండు, నాగిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుబ్బూర్ వీరుమల్లయ్య,చందుపట్ల బ్యాంకు మాజీ చైర్మెన్ బలుగూరి మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, సిరివేణికుంట మాజీ సర్పంచ్ పడాల అనిత వెంకటేశ్వర్లు, తుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్‌యాదవ్, మండల కార్యదర్శి ఓం ప్రకాష్‌గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

10 నుండి సీపీఐ(ఎం) పోరుబాట

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



పాలకవర్గాలు తన ఎన్నికల వాగ్దానంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 26 వరకు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శనివారం గట్టుపల్ మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు ఒరిగింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం 17,18,19 తేదీ లో మహా ధర్నాలు వినతి పత్రాలు, గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 4,25,26 తేదీల్లో అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీన వేలాది మందిచే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, సిపిఎం సీనియర్ నాయకులు చాపల మారయ్య మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పరస గోని యాదగిరి, కర్నాటి వెంకటేశం, రావుల నరసింహ, పెద్దగాని నరసింహ, వల్లూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పూర్తి చేయాలి

వెల్మకన్నే ఫీడర్ ఛానల్ పూర్తిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ప్రజా సమస్యలపై పోరు బాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాట్లాడుతూ కొండాపురం రైతులువెల్మ కన్నే ఫీడర్ ఛానల్ పూర్తి చేయడం వల్ల కొన్ని వందల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. మిషన్ భగీరథ నీరు వారానికి ఒకసారి వస్తున్నాయని, ఎస్సీ, బిసికాలనీలలోసీసీ రోడ్డు,మురికి కాల్వలు లేకతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు 17, 18 తేదీల్లో ధర్నాలు నిర్వహించివినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయ,చామకూర యాదయ్య ఎల్లయ్య, శేఖర్, నరసింహ, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి భవన్‌లో సిరిపురం కళాఖండాలు

- కళాకారులను అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



నవతెలంగాణ-రామన్నపేట

భారతదేశ రాజధాని నగరమైన న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహిస్తున్న వివిధాకా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈనెల 6 నుండి 9 వరకు నిర్వహిస్తున్న వేడుకలను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించారు.రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన చేనేత కళాకారులు ప్రదర్శించిన చేనేత వస్త్ర కళాఖండాలను సందర్శించి ఆమె అభినందించారు.మొత్తానికి ప్రదర్శనలో తెలంగాణ వ్యాప్తంగా 20 మంది చేనేత కళాకారులు ఎంపిక కాగా యాదాద్రి భువనగిరి జిల్లా సిరిపురం గ్రామం నుండి గ్రామానికి చెందిన కళాభారతి హ్యాండ్లూమ్స్ ప్రొడ్యూసర్ కంపెనీకి చెందిన జెల్ల సత్యనారాయణ, జెల్ల శ్రీనాథం తమ నైపుణ్యంతో తయారు చేసిన చేనేత వస్త్రాలను ప్రదర్శించడానికి ఎంపికయ్యారు. ఈ చేనేత ఉత్పత్తుల ప్రదర్శన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సందర్శించి అభినందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.చేనేత వస్త్రాలపై ఉన్న కళాత్మకత ఆమెను విశేషంగా ఆకర్షించాయని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యెన్నం శివకుమార్, వృత్తిదారులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ తరహాలో ఆస్తిపన్ను వన్ టైం సెటిల్‌మెంట్ రాయితీ ఇవ్వాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

గ్రేటర్ హైదరాబాద్ తరహాలో ఆస్తి పన్ను వన్ టైం సెటిల్‌మెంట్ 90 శాతం వడ్డీ రాయితీ మున్సిపాలిటీలకు వెంటనే ప్రకటించాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు ఎండి .సలీం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2024-25 సంవత్సరం సంబంధించిన ఆస్తిపన్ను చెల్లించే వారికి వడ్డీ 90 శాతం రాయితీ ఇవ్వడం ద్వారా ఇంటి పనులు 100 శాతం పూర్తయి మున్సిపాలిటీలకు ఆదాయం రావడానికి అవకాశం ఉంటుందని



అన్నారు. అనేక ప్రాంతాల్లో ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని వాటి వసూళ్ల కోసం ఈ రాయితీ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు. ఒకే రాష్ట్రంలో రెండు విధానాలు ఉండకుండా జిహెచ్ఎంసి తరహాలోనే అన్ని మున్సిపల్ కార్పొరేషన్ లకు, మున్సిపాలిటీలకు నగర పంచాయతీలకు తొంబై శాతం ఆస్తి పన్ను వడ్డీ మాఫీ ప్రకటించి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదే నరసింహ, భూతం అరుణ పాల్గొన్నారు

వేసవిలో కష్టమైనప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలందించాలి

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు వేసవిలో కష్టమైనప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. శనివారం నల్గొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తాగునీరు, ఇరిగేషన్, విద్యుత్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు తాగునీటిపై ఎక్కువ దష్టి కేంద్రీకరించాలని, అందుబాటులో ఉన్న నిధులను ప్రతి గ్రామానికి 10 నుండి 15000 రూపాయల చొప్పున తక్షణమే గ్రామాలలో అందుబాటులో ఉంచి ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతే వెంటనే ఆ నిధుల ద్వారా పరిష్కరించాలని తెలిపారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని తాగునీరు, ఇరిగేషన్, విద్యుత్ పరిస్థితులను సమావేశానికి వివరిస్తూ జిల్లాలో 1775 గ్రామాలు ఉన్నాయని, ప్రతిరోజు 140 ఎం ఎల్ డి తాగునీరు అవసరం ఉందని, విలీన గ్రామాలలో తప్ప ఎక్కడ సమస్య లేదని, అయితే తాగునీటి బోర్లు,చిన్న చిన్న మరమ్మతులకు అలాగే పైపులైన్ మరమ్మతులు తదితర వాటికి ఎస్ డి ఎఫ్ కింద పది కోట్ల 30 లక్షల రూపాయలు కావాలని, జిల్లాలో 26 సమయాత్మక గ్రామాలను గుర్తించినట్లు వెల్లడించారు. విద్యుత్ కు సంబంధించి సమస్యలు లేవని, సబ్ డివిజన్ వారిగా సమీక్షించి 250 ట్రాన్స్‌ఫార్మర్లు కావాలని గుర్తించడం జరిగిందని, 9 క్విక్ రెస్పాన్స్ టీం వాహనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ కింద నాగార్జునసాగర్ ద్వారా రెండు పంటలకు సాగునీరు ఇస్తున్నామని, వచ్చే పది రోజుల వరకు ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా కొనసాగుతుందని, ఆ తర్వాత శ్రీశైలం నుండి సాగునీటిని విడుదల చేయాల్సి ఉందని ఈ విషయంపై చర్యలు తీసుకునే విధంగా మంత్రుల దష్టికి తీసుకు వచ్చారు . యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లు వారి జిల్లాలకు సంబంధించిన తాగునీరు ,ఇరిగేషన్, విద్యుత్ పరిస్థితుల పై మంత్రులు, శాసనసభ్యులు ,అధికారుల దష్టికి తీసుకువచ్చారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ కింద 100 లీటర్ల నీరు అందడం లేదని , తన నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో బోర్ల ద్వారా కూడా తాగునీటి సరఫరా అవుతున్నదని పేర్కొన్నారు. పిల్లాయిపల్లి, బునియదిగాని పల్లి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. బస్వాపురం ఆర్ అండ్ ఆర్ కింద వశీకరణ చెల్లింపులు వెంటనే చేయాలన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ సుదర్శ పురం వాటర్ ట్యాంక్ ను పూర్తిచేయాలని, మోత్కూరు జనాభాకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేసేందుకు పైప్‌లైన్‌పెంచాలని కోరారు. ఎస్సారెస్పీ కింద బిక్కుమల్ల వరకు నీరు రావడంలేదని, నూతనకల్ దాటి నీరు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ ,ప్రస్తుతం తండాలలో బోర్ల ద్వారా తాగునీరు తెచ్చుకుంటున్నారని, కొత్త బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ పెల్లిపాకల ప్రాజెక్టు కింద ఏజెన్సీకి జీతాలు చెల్లించాలని, ప్రతి గ్రామంలో అద్దె బోర్లు తీసుకునేందుకుగాను టీంలు ఏర్పాటు చేయాలని కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రతి నియోజకవర్గానికి కొద్ది మొత్తంలో నిధులను కేటాయించి జిల్లా కలెక్టర్ నియంత్రణలో ఉంచాలని, నియోజకవర్గంలో 2,3 గ్రామాలలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉందని ,వాటికి తాగునీటి వనరులను గుర్తించి తాగునీటిని సరఫరా చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ భగీరథ ఏజెన్సీకి బకాయిలను వెంటనే చెల్లించాలని, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడలో తండాలు ఎక్కువగా ఉన్నాయని, గత సంవత్సరం అద్దె బోర్లకు చెల్లించిన మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని. కోరారు. ఇరిగేషన్ పై చర్చ సందర్భంగా వజీర్ బాగ్ కాల్వ చివరి వరకు సాగునీరు ఇవ్వాలని, డి-40 కింద నీరు రావటం లేదని తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే మాట్లాడుతూ గుండాల మండలంలో 50శాతం పంటలకే నీరు వస్తున్నదని, మరో వారం రోజులపాటు 200 క్యూసెక్కుల నీరు వదిలితే ఆత్మకూరు ప్రాంతంలోని చివరి ఆయకట్టుకు సాగునీరు వస్తుందని తెలిపారు .కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి మాట్లాడుతూ మునుగోడు వరకు సాగునీరు అందించాలని, ఇరిగేషన్, అగ్రికల్చర్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల నీటి విషయంలో స్పష్టత లేదన్నారు. దీనికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రతిరోజు నివేదికను ఇవ్వాలని, జిల్లా కలెక్టర్లు ఈ విషయంపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించాలని కోరారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈ ఎస్ సి కపాకర్ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఎస్ సి హరిలాల్ , ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఆయా విషయాలపై జరిగిన చర్చ సందర్భంగా వివరాలను తెలియజేశారు .ఈసమావేశంలోజిల్లా ఎస్ ఎస్పీ శరత్చంద్ర పవా ర్, అడిషనల్ కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నిర్మాణంలో కళలే కీలకం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



పార్టీ నిర్మాణంలో సాంస్కృతిక కళలే కీలకమని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మండలంలోని గుజ్జ గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రజానాట్యమండలి శిక్షణా తరగతులను శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడారు.పెట్టుబడిదారి రాజకీయాలు ముందుకురావడంతో సామాజిక ఉద్యమాల ప్రాధాన్యత తగ్గుతుందన్నారు. పెట్టుబడిదారులు రాజకీయాలను కలుషితం చేస్తున్నారన్నారు. పెట్టుబడిదారుల భావసారుప్యం లాభాలను ఆర్జించడ మేనన్నారు.డబ్బులతో ఓట్లు కొనడం సీట్లు సంపాదించడమే వారికి తెలిసిన విద్య అన్నారు.ప్రజాసమస్యలు వారికి అసలే పట్టవన్నారు.నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేసే కమ్యూనిస్టులనే ప్రజలు నమ్ముకోవాలన్నారు.పెట్టబడి రాజకీయదారుల వల్ల కలిగే నష్టాలను,వామపక్ష ఉద్యమాల ద్వారా జరిగే లాభాలను కళారూపాల ద్వారా వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రజానాట్యమండలి శిక్షణా తరగతులు ఉపయోగపడాలన్నారు. నోటుకు ఓటు అమ్ముకోవద్దంటూ ప్రజలను చైతన్యపరుస్తూస్థానిక సమస్యలను తెలుసుకునేందుకు జిల్లావ్యాప్తంగా చేపట్టిన ప్రజాచైతన్యయాత్ర ఈనెల 10న నారాయణపురం మండలం నాగంవారి గూడెంలో తీయని రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ ప్రారంభిస్తారన్నారు.ఈనె10 నుంచి 25 వరకు జిల్లాలోని పలు మండలాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వహించే ప్రజా చైతన్యయాత్రలో కళాకారుల ముందుండి ప్రజలను చైతన్యం చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత,పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ, మండల కమిటీ సభ్యులు చాడ నరసింహ,బద్దుల వెంకటేష్, కర్తాల భిక్షం,కుకుడాల మంగమ్మ, కుక్కల అంజయ్య వెలిజాల గోపిక, పీఎన్ఎం కళాకారులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా యాదాద్రిశుని కల్యాణవేడుక

- భారీగా హాజరైన భక్తులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా స్వామివారి కల్యాణం శనివారం కన్నుల పండువగా జరిగింది.రాత్రి 8.58 గంటలకు ప్రారంభమైన కల్యాణ మహోత్సవం సుమారు రెండున్నర గంటల పాటు అర్చకులు నిర్వహించారు .ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్ హనుమంత రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.కల్యాణాన్ని భక్తులు వీక్షించేందుకు ఆలయ పరిసరాల్లో అధికారులు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు .కళ్యాణ మహొత్సవంలో భాగంగా ముందుగా గజవాహనంపై స్వామివారిని ఆలయ తిరువీధిలో ఊరేగించి కల్యాణమహోత్సవం నిర్వహించారు. కల్యాణమండపంలో అర్చకులు స్వామి అమ్మవార్లను అధిష్టింప చేసి కళ్యాణ ఘట్టాన్ని ప్రారంభించారు .వేద పండితుల మంత్రోత్సవంలో వేద పారాయణాలు మంగళవాయిద్యాల మధ్య నరసింహస్వామి వారు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు.గోవింద నామస్మరణతో కల్యాణప్రాంగణం మార్మోగింది.కళ్యాణం తిలకించేందుకు భక్తులు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు .దీంతో ఆలయ మాడవీధులు భక్తులతో కలకలలాడాయి .కళ్యాణ మండపాన్ని ఆలయ పరిసరాలను వివిధ రకాల పూలు విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.కొండపైన రద్దీ దృష్ట్యా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

బస్సులు లేక భక్తుల ఇబ్బందులు

పట్టణం నుండి ఆర్టీసీ బస్సులు నడవక పోవడంతో స్థానిక భక్తులు తీవ్ర అవస్థలు పడ్డారు.కొత్త బస్టాండ్ నుండి మాత్రమే బస్సులు నడిపారు. దీంతో భక్తులు ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించారు. దేవస్థానం బ్రహ్మోత్సవాల రోజుల్లో పార్కింగ్ రుసుమును రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను నడపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు తప్పలేదు.

హాజరు కానీ మంత్రులు

ప్రతిష్టాత్మక కల్యాణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఒక్కరు హాజరు కాకపోవడం చర్చనీయంగా మారింది.పట్టు వస్త్రాలు సమర్పించే దేవాదాయ శాఖ మంత్రితో పాటు జిల్లా మంత్రులు కూడా ఉత్సవాలలో పాల్గొనలేదు.

స్ఫూర్తి విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని నెమ్మాని గ్రామంలో గల స్ఫూర్తి విద్యాలయంలో శుక్రవారం ఘనంగా స్వ పరిపాలనా దినోత్సవం నిర్వహించినట్టు పాఠశాల చైర్మెన్ సాగి శైలేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధన కోసం కృషి చేయాలని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు



స్వపరిపాలనా దినోత్సవం లో భాగంగా డీఈఓగా గౌతమ్ ప్రధానోపాధ్యాయులుగా ఎస్ భవాని విద్యాశాఖ మంత్రిగా సి హెచ్.వైష్ణవి పాఠశాల డైరెక్టర్‌గా ఏ. స్వప్న కలెక్టర్‌గా కే. శార్వాణి ఎండిఓ గా బి వైభవ్ ఎంఈఓగా రాకేష్ పాత్రలు పోషించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ సాగి శైలేంద్రకుమార్ ప్రధానోపాధ్యాయులు వంగాల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు నరసింహ ,మల్లేష్ శేఖర్ ,రాజు శ్యామ్ వెంకట్ రెడ్డి ,ఉపాధ్యాయులు కళ్యాణి, నవ్య ,ప్రశాంతి ,మౌనిక, సరిత, విజయలక్ష్మి ,ఉమారాణి స్వాతి, రజిత ,కవిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



గ్రామాలలో ప్రజా సమస్యలను విస్మరించి ప్రభుత్వం, పాలకులు పాలిస్తు న్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని గూడపూర్ గ్రామంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడపూర్ గ్రామంలో 20 సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకు నేటికీ నల్ల కలెక్షన్ ఇవ్వకపోవడంతో ఉత్సాహ విగ్రహముల ఎస్సీ కాలనీలో దర్శనమిస్తున్నారని అన్నారు. గ్రామంలో ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న 250 మంది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పగడాల కాంతయ్య , ఎంకన్న , పెద్ద అంజయ్య , లింగయ్య, సత్తయ్య చిన్న అంజయ్య తదితరులు ఉన్నారు.

మహిళా సాధికారతకు ప్రాముఖ్యత

- పోచంపల్లి బ్యాంకు శాఖ మేనేజర్ ఎం. కిషన్

నవతెలంగాణ-సూర్యాపేట



బ్యాంకులో మంజూరు చేసిన రుణాల్లో సగభాగం మహిళలకు అందజేశామని, దీని వల్ల మహిళా సాధికారతకు ప్రాముఖ్యతను ఇచ్చినట్లుగా అయ్యిందని పోచంపల్లి బ్యాంకు శాఖ మేనేజర్ ఎం కిషన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక పోచంపల్లి బ్యాంకులో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతీయ కబడ్డీ ఆటలో పాల్గొన్న మీరే సునీత ని ఈ సందర్భంగా జ్ఞాపిక, శాలువతో ఆయన సత్కరించారు. జాతీయ స్థాయిలో ఆడిన సునీత తన కూతురు ప్రశంస ను కూడా స్పోర్ట్స్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా ప్రశంసకు కు జాతీయస్థాయిలో 400 మీటర్లు బంగారు పతకం సాధించడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో శాఖా సిబ్బంది టీ క్రాంతి, కే మల్లికార్జున్, బి.కవిత, జి. నీరజ్ కుమార్, జి సైదులు, వి శృతి, సుమలత, రమాదేవి, శోభా, ప్రమీల, శ్రీలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. ప్రజా సమస్యలపై ఆపార్టీ పోరుబాట భాగంగా శనివారం పట్టణంలోని వినోభా నగర్ లో సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, కేవీపీఎస్ నాయకులు కోడి రెక్క మల్లయ్య డివైఎఫ్ఐ నాయకులు పల్లా బిక్షం, సైదులు ఉన్నారు.

తక్కెళ్లపాడు లో...మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడు లో శనివారం సమస్యలపై సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు చౌగాని సీతారాములు, చౌగాని వెంకన్న, గుండు నాగయ్య, నాగయ్య, దొండ నరసయ్య, ఒలిశెట్టి భాస్కర్, గోగుల రాములు పాల్గొన్నారు.

జగిత్యాలలో ఆశావర్కర్‌పై లైంగికదాడి చేసిన నిందితున్ని శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-బీబీనగర్



జగిత్యాల జిల్లాలో దళిత ఆశా కార్యకర్త మీద ఫిబ్రవరి 27వ తేదీన అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని,బాధితురాలికి సత్వర న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం అతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీబీనగర్ మండలకేంద్రంలో ఆశా కార్యకర్తలు , గ్రామ పంచాయితీ సిబ్బంది కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో శివరాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెళ్తున్న ఆశావర్కర్‌పై లైంగికదాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తపై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని వెంటనే SC/ST చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని, కోరారు.బాధితురాలికి చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని,ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటన అత్యంత బాధాకరం, సిగ్గుచేటన్నారు.ఇలాంటి ఘటన దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. బేటీ బచావో బేటీ పఢావో లాంటి పథకాల ద్వారా మహిళలను ప్రసన్నం చేసుకోజూస్తున్న ప్రభుత్వం దేశంలో మహిళలకు, చిన్నారులకు రక్షణ, భద్రత కల్పించడంలో విఫలమైందన్నారు. ఓవైపు మహిళలు పగటిపూట పని చేస్తుంటేనే రక్షణ కరువైన పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మరో వైపు పాత కార్మికచట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. షీ టీంలు, సఖి సెంటర్ల వలన ఎంతోమందికి సర్వీసు అందుతుందని, వాటి సంఖ్యను పెంచాలన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసు బలగాలలో మహిళా సిబ్బంది కేవలం 10శ్శాతం మాత్రమే ఉందన్నారు. మహిళా సిబ్బందిని 33 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.నిర్భయకు నిధులు సరిపడా లేవని, దిశ చట్టం యాపు వరకే పరిమితమైందని విమర్శించారు. మహిళల రాత్రి షిఫ్ట్ లను రద్దు చేయాలని, రోజుకు ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యురాలు పొట్ట యాదమ్మ,నాయకులు మందకిరణ్, ఆశా యూనియన్ నాయకులు ఉడుత భవాని, అనురాధ, లావ్యణ,స్వప్న,పొట్ట నర్సమ్మ,పొట్టమైసమ్మ, లింగమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా హక్కులకు ఉద్యమించాలి

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-వలిగొండ



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుక కాదని మహిళ హక్కుల కోసం జరిగిన ఓ పోరాట స్ఫూర్తి అని, ఆ స్ఫూర్తితో మహిళల హక్కులకై ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు.శనివారం వలిగొండ మండల కేంద్రంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గల కళాకారుల భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మహిళలపై జరుగుతున్న హింస-చట్టాల అమలుపై' జరిగిన సెమినార్ వారు మాట్లాడారు.ఆకాశంలో సగం అవనిలో సగం సమాజంలో సగం అన్నట్లు నేడు మహిళలున్నా 78 ఏండ్ల స్వతంత్రభారతంలో నేటికి రెండో పౌరులుగానే పరిగణించబడుతున్నారనఆనరు. మహిళల హక్కులకై మరింత ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు.నానాటికి లైంగిక వేధింపులు,యాసిడ్ దాడులు, పెరుగుతున్నాయన్నారు స్త్రీ లేనిదే జననం లేదు..స్త్రీ లేనిదే గమనం లేదు.. స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేనిది అసలు సృష్టి లేదు అంటూ నిరంతరం చెబుతున్న ఆచరణలో మాత్రం అడుగడుగునా స్త్రీలపై అవమానం వివక్ష నేటికీ కొనసాగుతూనేఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి కర్నాటి మాత్స్యరాణి, శీలం ఇందిర అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కల్యూరి లక్ష్మమ్మ, గర్దాసు నర్మద, మెట్టు లక్ష్మమ్మ, దుబ్బలత, ములుపోజు కవిత, మాడుగుల కృష్ణవేణి, అపర్ణ,సిర్పంగి స్వప్న, గొలనుకొండ వరమ్మ,శామీనా బేగం,ద్యానబోయిన రేణుక,వేముల పద్మ, వరలక్ష్మి,బాసాని పద్మ, నర్సమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి

నవతెలంగాణ-చౌటుప్పల్



మహిళలకు సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్‌చేశారు.శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన స్కూల్‌లో ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో గౌరవంగా జీవించడం మా హక్కు సెమినార్‌ను చింతకింది శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో పని ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్ష వేతనం, అసమానతలు అధికంగా ఉన్నాయన్నారు. పురుషులతో సమానంగా పనిచేస్తున్న మహిళలకు వేతనాల్లో 40శాతం మాత్రమే పొందుతున్నారని తెలిపారు.అనంతరం ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ శ్వేత ప్రియాంక, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ చింతకింది ప్రత్యూషలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు బత్తుల జయమ్మ, దొడ్ల ఆండాలు, భావండ్లపల్లి సునంద, కొత్త స్వరూప, పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, మహిళలు పాల్గొన్నారు.

నేడు గూడూరు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం

మిర్యాలగూడ రూరల్:మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ప్రతిమ వార్షికోత్సవం ఈనెల 9వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 9వ తేదీ ఆదివారం ఉదయం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పంచామృత అభిషేకం, 10 గంటలకు మూలమంత్ర హెూమం, పూర్ణహుతి, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవం వేద పండితుల పర్యవేక్షణలో వైభవోపేతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కళ్యాణ మహొత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహ పాత్రులు కావాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కళ్యాణ మహొత్సవం ఆలయ ప్రాంగణ ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు.

పురాతన నాణెములు, కరెన్సీ ప్రదర్శన అభినందనయం

- గిన్నిస్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ పెండెం కృష్ణ
- 400ల విభిన్న పాత్రల అభినయ చిత్రాల ప్రదర్శనను ప్రారంభించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు హమీద్ ఖాన్

నవతెలంగాణ-సూర్యాపేట



400ల విభిన్న పాత్రభినయ కళాకారులు, నాలుగుసార్లు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు హెూల్డర్ పెండెం కృష్ణకుమార్ ఆద్వర్యంలో పురాతన నాణెలు, నోట్ల ప్రదర్శనతో పాటు 400ల పాత్రాభినయ చిత్రాలను ప్రదర్శించడం అభినందనీయమని రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్.ఎ. హమీదాఖాన్ అన్నారు. శనివారం స్థానిక పద్మశాలి భవన్లో విభిన్న పాత్ర వైవ్యి భరిత కళా ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణానికి చెందిన డాక్టర్ పెండెం కృష్ణకుమార్ 400 ల పాత్రలను అభినయించి గిన్నీస్ రికార్డు సాధించడంతో పాటు పురాతన నాణేలు, వివిద దేశాల కరెన్సీని సేకరించి విద్యార్థుల సౌకర్యార్థం ప్రదర్శన నిర్వహించడం హర్షణీయమన్నారు. డాక్టర్ పెండెం కృష్ణకుమార్ మాట్లాడుతూ తాను 400ల పాత్రలు ధరించడంతో పాటు 194 దేశాల రికగ్నైజ్డ్ నాణేలు, 150 దేశాల కరెన్సీ, 4 వేల స్టాంపులను సేకరించడం జరిగిందన్నారు. 1994 నుంచి మొదలుకొని నేటి వరకు వాడుకల్లో ఉన్న నాణెలు, కరెన్సీతో పాటు స్టాంపులను విద్యార్థుల సందర్శనార్థం ఉంచానన్నారు. తాను రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తానని మొదటగా తాను పుట్టిన సూర్యాపేటలో నిర్వహించాలని ఈ ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశానని పేర్కొన్నారు. అనంతరం హైద్రాబాద్ లో ప్రదర్శన ఉంటుందన్నారు. నేటి తరానికి పురాతన నాణెలు, స్టాంపులు, కరెన్సీపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.గోపాలకిషన్, డాక్టర్ గోవర్ధన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధరలకనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలి



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పెరుగుతున్న ధరలకనగుణంగా 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిధిలో ఉన్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం పరిధిలో వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులను కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రంతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిధిలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మందికి వర్తించే జీవోలను పెరుగుతున్న ధరలకనుగుణంగా 2012 నుంచి నేటి వరకు సవరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతన జీవోలను సవరించి కనీస వేతనం రూ.26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కనీస వేతనం ప్రతిపాదనలకే పరిమితం చేసిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యజమానులకు అనుకూలంగానే వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కనీస వేతన సలహా మండలిలో ప్రభుత్వ భజనపరులకే స్థానం కల్పించి కార్మికుల పక్షాన పోరాడే సీఐటీయూ వంటి కార్మిక సంఘాలను విస్మరించారన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు కార్మిక కోడ్లు ఏప్రిల్ నుంచి అమలు కాబోతున్నాయని ఇవి అమలు అయితే కార్మికులు కనీస హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం అడిగె హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కూడా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మికకోడ్‌లను వెనక్కినెట్టేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, జిల్లా కమిటీ సభ్యులు బత్తులదాసు, సీఐటీయూ జిల్లా నాయకులు కొంతం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అదుపు తప్పి గుంతలోకి దూసుకెళ్లిన కారు

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని కాటేపల్లి బిడ్జి కంకరరోడ్డులో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.భువనగిరికి చెందిన జామ జయశంకర్ పల్లెర్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం తెల్లారుజామున స్కూల్ పిల్లలను టూర్‌కు తీసుకపోవడానికి కారులో బయల్దేరి వెళ్తుండగా కాటేపల్లి గ్రామంలో అసం పూర్తిగా కంకరతేలి ఉన్న రోడ్డుకు పక్క వైపుకు కారు దూసుకెళ్లి అకస్మాత్తుగా కింద పడిపోవడం వలన కారుకు ప్రమాదం ఏర్పడింది. జయశంకర్‌కు అదృష్ట వశాత్తు ప్రాణాపాయం తప్పింది. ప్రజలు అక్కడకు చేరుకొని ఇలాంటి ప్రమాదాలు చాలా చోటు చేసుకుంటున్నాయని, వాటిని నిరోధించాలని వేడుకుంటున్నారు.

మహిళల రక్షణకు పకడ్బందీ చట్టాలు అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు పకడ్బందీ చట్టాలు అమలు చేయాలని సీపీఐ(ఎం) 48వ వార్డు కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక వాణిజ్యభవన్ సెంటర్లో వాణిజ్యభవన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిధ్య కార్మికులు, శ్రామిక మహిళలను ఆయన సన్మానించి మాట్లాడారు. తల్లిగా, భార్యగా మహిళలు అందించే సేవలు వెల కట్టలేనివని ఆమె లేకుండా సృష్టి లేదన్నారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై మహిళలంతా సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రామిక, పారిశుధ్య కార్మిక మహిళలు చిత్రం భద్రమ్మ, పర్వీన్ బేగం, గీతారాణి, జ్యోతి, పద్మ, ధనలక్ష్మి, వసంత, మంగమ్మ, మమతలను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సురేష్, నరేంద్రుణి విద్యాసాగర్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు నడిగూడెం మండలకేంద్రంలోని చీమగురువ య్యభవన్‌లో శనివారం ఏనుగుల వీరాంజ నేయులు అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పదిహేనుమాసాలు దాటినప్పటికీ ఒక్క వాగ్దానమూ అమలుజరగలేదన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడిందని, పంట పొలాలకు నీరందక పంటలు ఎండిపోతున్నాయన్నారు.లిఫ్టుల ద్వారా చివరి భూములకు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వెంటనే పనులు ప్రారంభించి ఉపాధి పథకం ద్వారా పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు కొరట్ల శ్రీను, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్,లతీఫ్‌సాబ్, మస్తాన్, సైదాహుస్సేన్ పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆశ వర్కర్లకు సన్మానం చేశారు, అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానికంగా వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళకుఘనంగా సన్మానించమని, మన జీవితంలో మహిళ ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఎంతోమంది దేవతలను పూజించే మన దేశంలో మహిళలను దేవతల కొలవాలని జనసేన పార్టీలో మహిళలకు ప్రత్యేకంగా వీర మహిళ విభాగాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టారని తెలిపారు.,ఈ కార్యక్రమంలో సరికొప్పుల విజయలక్ష్మి , కొమ్మరాజు శ్రీను. తిగుళ్ల సాయిచరణ్. అంజి. లీల. యమున. నాగమణి. వర లక్ష్మి. రవళి. రమణ. దేవీ. శైలజ ఆశ వర్కర్లు . తులసి. సీత. సునీత. రజిత. మంజుల. పావని. రాజ్యం. యశోద. విజయనిర్మల. గురువమ్మ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

స్త్రీల అభివృద్ధితోనే సమాజ మనుగడ పురోగతి

నవతెలంగాణ-పెనపహాడ్

స్త్రీల అభివృద్ధితోనే సమాజ మనుగడ ముడిపడి ఉంది. అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ అన్నారు శనివారం లింగాల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వ్యవసాయ కూలి మహిళ కార్మికు ల కు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 'దేశ అభివృద్ధి మహిళల అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది అని ఆనాడే చెప్పారు.ఆ మాటకు వస్తే ప్రపంచ అభివృద్ధి కూడా మహిళల అభివృద్ధితోనే ముడిపడి ఉంది.మహిళా సాధికారత అంటే మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అభివృద్ధిలో ముందుకు సాగటం అని గ్రహించాలి. క్లారా జెట్కిన్,సావిత్రి బాయ్ పూలే, సరోజినీ నాయుడు,దుర్గాబాయి దేశముఖ్,శ్రీమతి ఇందిరాగాంధీ, అరుణా అసఫ్ అలీ,కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వంటి ఎందరో మహిళలు అనేక రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలిచారు.క్రీడల్లో వారిపై జరుగుతున్న అఘాయిత్యాలు అమానుష ఘటనలపై అనేక మంది క్రీడాకారిణులు ఇటీవల న్యూఢిల్లీలో అవిశ్రాంత పోరాటం చేసిన సంగతి మరువరాదు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా గట్టు శ్రీనివాస్ నియామకం

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ పర్యటన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అనుచరుడు గట్టు శ్రీనివాసు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక గట్టు శ్రీను స్వగృహంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యువకులు, అభిమానులు ఆయన్ని ప్రశంసించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, షఫీ వుల్లా, ఎడ్ల వీరమల్లు యాదవ్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్, ధర్మ నాయక్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో దొంగతనాలను నియంత్రించొచ్చు

నవతెలంగాణ-మోత్కూర్

ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలను నియంత్రించవచ్చని ,నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటుకి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు. మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎన్నారై రాపోలు సుదర్శన్ ఆర్థికసహకారం రూ.31వేలతో శ్రీ ఆంజనేయ,సీతారాముల ఆలయఆవరణలో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను శనివారం ఎస్ఐ నాగరాజు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి,దాత తల్లి రాపోలు సుగుణమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు రాపోలు పరంధాములు, శోభారాణి, ఆలయకమిటీ ప్రతినిధులు దంతురి కృష్ణ, పల్లెర్ల వెంకన్న, మాజీసర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు, అనంతులఅశోక్, మెంట నగేష్, బుంగపట్ల సుదర్శన్, శివకుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ కోట్ల రూపాయలను దుబారా చేశారని విమర్శించారు. వంద రోజులలో ఎన్నికల హామీలను అమలు చేస్తామని 16 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. అభయాస్తం పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రజల ఓట్లను వేయించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. విద్యార్థినుల కు స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతు బంధు కోసం కెసిఆర్ రూ.6500 కోట్ల నిధులను కేటాయిస్తే, ఎన్నికల కోడ్‌తో నిలుపుదల చేశారని, ఆ డబ్బు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క క్యాబిన్లో 250 మంది కాంట్రాక్టర్లు బిల్లు రాక ధర్నా చేశారని పేర్కొన్నారు. బిల్లులు పాస్ కావాలంటే భట్టి విక్రమార్క సతీమణికి 20 నుండి 30 శాతం పర్సంటేజీ ఇస్తేనే బిల్లులు చెల్లిస్తున్నారన్నారు. బడా బాబులకు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లిస్తారని, చిన్నాచితికా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్టులో పెట్టాలని జలమండలి ఎండి సిఫార్సు చేసినప్పటికీ అమలు చేయకుండా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. ధాన్యము బియ్యము కొనుగోలులో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి, కృష్ణా జలాలను తరలించుకొని పోతుంటే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు సీఎం రేవంత్ రెడ్డి కీలుబొమ్మగా ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి ఎప్పుడైనా చేరావచ్చునని జోష్యం చెప్పారు. తెలంగాణలో చంద్రబాబు నాయుడు చేసే కుట్రలకు రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఆదానితో రేవంత్ రెడ్డికి దోస్తానా ఉందని, రూ. 12500 కోట్లతో రెండు సిమెంటు ఫ్యాక్టరీలను పెట్టించారన్నారు. ముఖ్యమంత్రి బూతులు మాట్లాడుతూ ప్రజలలో మోసం, దగా చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్‌ను గద్దె దింపటం ఖాయమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఎంపీపీ లక్కుమళ్ల జ్యోతిని శాలువాతో నరసింహారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ ఎంపీపీలు లకుమల్ల జ్యోతి,చెన్న బోయిన సైదులు,బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు,యల్ల బోయిన లింగయ్య, పాలక వీడు మండల అధ్యక్షుడు అంజి రెడ్డి,హుజూర్ నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ సైది రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గుర్రం మార్కండేయ, ఇంజమూరి రాములు, పల్లే పంగ నాగరాజు, వినాయక రావు,సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా గోపగాని పెద్ద వెంకన్న

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరుగాంచిన సూర్యాపేట మార్కెట్ కమిటీని శుక్రవారం ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఆ కమిటీలో డైరెక్టర్లలో ఆత్మకూరు ఎస్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన గోపగాని పెద్ద వెంకన్ననుతో పాటు నిమ్మికల్ గ్రామానికి చెందిన పచ్చిపాల వెంకన్నను నియమించడం జరిగింది. గోపగాని పెద వెంకన్న శనివారం విలేకరులతో మాట్లాడుతూ తాను మొదటి నుండి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి ఆశీస్సులతో, కాంగ్రెస్‌కి విధేయుడుగా, దామన్నకు నమ్మకస్తుడిగా కాంగ్రెస్‌కి పనిచేస్తూ, కష్ట నష్టాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ జెండాను వదలకుండా, పార్టీలో ఏ పదవిని ఆశించకుండా ఒక నికార్సైన కార్యకర్తగా ఉండడం జరిగిందన్నారు. ఒక రైతుగా రైతు బాధలను తెలిసిన వ్యక్తిగా ఉన్నానన్నారు.తన నియామకంను నమ్మకానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇకపై రెట్టింపు ఉత్సాహంతో బాధ్యతతో పని చేస్తానన్నారు. నా పై ఇంత గొప్ప బాధ్యతను అప్పగించి నా యొక్క నియా మకానికి సహకరించిన మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి, ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డికి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొప్పుల వేనా రెడ్డికి, ఆత్మకూర్ ఎస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డికి, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షుడు కందాల వెంకటరెడ్డికి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందాల రాంరెడ్డికి, శిగ శ్రీనివాస్‌గౌడ్‌కి, కాసాని పాపయ్యగౌడ్‌కి, మూల ఎల్లయ్య గౌడ్‌కి, భాషపంగు లింగయ్యకి, ఆత్మకూర్ ఎస్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపాక అనిల్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

50 ఏండ్లుగా లయోలా పాఠశాల విద్యను అందించడం అభినందనీయం

శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



50 ఏళ్లుగా ఎలాంటి వివాదం లేకుండా యాజమాన్యం లయోలా పాఠశాలను నిర్వహించి విద్యను అందించడం అద్భుతమైన విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు సందర్భంగా శనివారం స్థానిక పాఠశాల లో 1975-2025 బ్యాచుల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. చిన్న తనంలో లయోలా పాఠశాలలో చదివిన మిత్రులు ప్రస్తుతం కలుసుకొని సంతోషాలు పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. బాల్యం నాటి మధుర క్షణాలను జ్ఞాపకాలను గుర్తుచేసుకోనేలా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. లయోలా పాఠశాల ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాల్లో డ్రాప్ ఔట్స్ ఎక్కువగా ఉండేవని, మంచి విద్యను అందిస్తూ వివిధ రంగాల్లో ఎంతోమందిని స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని, మనిషిని, మేధావిగా, ఉన్నతమైన వ్యక్తులుగా ఉండేలా దోహదం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఆయా బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు తమ తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటీ నాయకులు ఎం, జావీర్ అమల్, జి, కృపారావు, పి, ఆనంద, రావు వెంకట్ రెడ్డి, బానోతు శ్రీధర్, ఎస్, శంకర్,వి, సైదిరెడ్డి, బి, పురుషోత్తం రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సైధి రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాబినెట్‌లో ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లు ఆమోదించడం పట్లహర్షం

నవతెలంగాణ-మఠంపల్లి

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల ఫోరం సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్‌మాదిగ తెలిపారు.శనివారం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా మాదిగల 30 ఏండ్ల నాటి చిరకాల కోరిక అయిన ఏబీసీడీ వర్గీకరణను రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ సూచనల మేరకు అమలు చేసినందుకు మాదిగల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మాల ఉపకులానికి చెందిన నేతగాని వెంకటేష్ మంత్రి దామోదర రాజనర్సింహపై చేసిన అనుచితవ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.వెంకటేష్ తక్షణమే మంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ధరలకనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



పెరుగుతున్న ధరలకనుగుణంగా 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిధిలో ఉన్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం పరిధిలో వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులను కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రంతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిధిలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మందికి వర్తించే జీవోలను పెరుగుతున్న ధరలకనుగుణంగా 2012 నుంచి నేటి వరకు సవరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతన జీవోలను సవరించి కనీస వేతనం రూ.26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కనీస వేతనం ప్రతిపాదనలకే పరిమితం చేసిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యజమానులకు అనుకూలంగానే వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కంపెనీ యజమనులకు లాభాలు కూడపెట్టెందుకే కనీస వేతన జీఓలను సవరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీస వేతన సలహా మండలిలో ప్రభుత్వ భజనపరులకే స్థానం కల్పించి కార్మికుల పక్షాన పోరాడే సీఐటీయూ వంటి కార్మిక సంఘాలను విస్మరించారన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు కార్మిక కోడ్లు ఏప్రిల్ నుంచి అమలు కాబోతున్నాయని ఇవి అమలు అయితే కార్మికులు కనీస హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం అడిగె హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కూడా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మికకోడ్‌లను వెనక్కినెట్టేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, జిల్లా కమిటీ సభ్యులు బత్తులదాసు, సీఐటీయూ జిల్లా నాయకులు కొంతం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీల్డ్ టెండర్లకు ఆహ్వానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు నందు ఏప్రిల్ 1వతేదీ నుండి మార్చి 31-2026 వరకు ఒక సంవత్సర కాల పరిమితికి గాను వివిధ హెచ్-1 వేలం హక్కులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో ఈ నెల 13 సీల్డ్ టెండర్లు నిర్వహించనున్నట్టు కార్య నిర్వహణ అధికారి నవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రెపోడేలు, మేకపోతులు స్వాధీన పరుచుకును హక్కు డిపాజిట్ 5లక్షలు, వడి బియ్యం సేకరించుకొనుహక్కు 5 లక్షలు, వాహనములకు బొట్లు పెట్టుకును హక్కు 5లక్షలు ,నంది సర్కిల్ వద్ద షాప్ నెంబర్ -3 కిరాయి హక్కు రూ.లక్ష , పాదరక్షలు భద్రపరచుకొను హక్కు రూ.50వేలు ఆవులకు పచ్చి గడ్డి విక్రయించు కొను హక్కు రూ.20వేలు నిర్ణయించినట్టు తెలిపారు. ఈ సీల్డ్ టెండర్‌లో పాల్గొనుటకు ఆసక్తి కలవారు ఈ నెల 11,12 రోజులలో కార్యాలయ పని వేళలు ఉ 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఒక్కొక్క షెడ్యూల్ కు రూపాయలు 500 చెల్లించి రసీదు పొందగలరు పూర్తి వివరాలకు దేవస్థాన ఫోన్ నెంబర్ 91 00023701, 9491000701 లను సంప్రదించగలరని తెలిపారు.

మహిళల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-దేవరకొండ

మహిళలకు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు పూర్తిస్థాయిలో భద్రత, రక్షణ ఉంటుందని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత అన్నారు.దేవరకొండ ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఘనంగా వేడుకల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి అనిత మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగినిలకే కాకుండా ప్రతి మహిళకు హక్కుల గురించి తెలిసి ఉండాలని పలు సూచనలు చేశారు. పోలీస్ , న్యాయ వ్యవస్థ హక్కుల్ని కాపాడేందుకు కృషి చేస్తుందని, ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇదే స్ఫూర్తి, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని అన్నారు. చదువుతోనే మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. అనంతరం ఉత్తమ మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మహిళ సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఆర్టీసీ డిపోలో బస్ స్టేషన్లలో పనిచేస్తున్న మహిళ పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు, న్యాయవాదులు, ఆర్టీసీ అధికారులు ఆర్.ఎస్.రావు, దీప్ లాల్, నారాయణ, వెల్ఫేర్ బోర్డు మెంబర్ లు సమద్, పాపరాజు, ఆర్టీసీ ఉద్యోగులు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చు

నవతెలంగాణ-నకిరేకల్

జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సీనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయం, డబ్బు వృధా కాకుండా త్వరితగతిన కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి మార్గమన్నారు. జూనియర్ సివిల్ జడ్జి ఎస్ కే ఆరిఫ్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కక్షిదారుల ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ లోక్ అదాలత్ లో 871 కేసులు పరిష్కరిష్కారం కాగా రూ.4.62 లక్షల జరిమానా విధించబడింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభ య్య సిఐలు రాజశేఖర్, కొండల్ రెడ్డి, న్యాయవాదులు నర్సింగ్ విజయ్ కుమార్, అక్కినేనిపల్లి వీరస్వామి, దొడ సోమయ్య, పులి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి స్థానిక కమలాన నెహ్రూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్‌లోని హిల్ కాలనీలో రోడ్డుపై మద్యం మత్తులో త్రాగి పడి ఉండగా పోలీసు వారు అతన్ని కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్ నందు చికిత్స కోసం తరలించారు . సదరు గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు .అతని పేరు వివరాలు ఏమీ తెలియవు . మృతదేహాన్ని స్థానిక ఆసుపత్రిలో ఉంచారు. ఆచూకీ తెలిసినవారు స్టేషన్ అధికారులను సంప్రదించాలని కోరారు.

అన్నదానంతో కక్షిదారుల ఆకలీ తీర్చడం హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేట

జోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కక్షిదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారి ఆకలి తీర్చడం హర్షణీయమని పలువురు న్యాయ మూర్తులు అన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టుల భవనంలో నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో జోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకునేందుకు రాష్ట్రంలోని ఎక్కడెక్కడ నుంచో కక్షి దారులు వస్తుంటారని వారి సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేయడం అభిన ందనీయమన్నారు. భోజనాన్ని ఏర్పాటు చేసిన జోన ఫౌండేషన్ నిర్వాహకులు మున్సిపల్ మాజీచైర్మెన్ గండూరి ప్రవళిక ప్రకాష్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి శ్రీవాణి, సీనియర్ సివిల్ జడ్జి ఫర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, అపూర్వ రవళి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నూకల సుదర్శన్ రెడ్డి, దప్పుకు మల్లయ్య, సత్య నారాయణ పిల్లై, నాయిని రామ్ మనోహర్ రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, యాతాకుల రాజయ్య ఎర్ర వీరస్వామి చింత వినయ్ బాబు, బొడ్డు విజయ్, వల్దాస్ జానీ పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

వేసవికాలం ఎండల తీవ్రత పెరుగుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగునీటికి కూడా తీవ్ర సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అన్నారు. శనివారం నాడు చిట్యాల పట్టణంలోని మల్లన్న గుట్ట ప్రాంతంలోని ప్రజా సమస్యల పై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తయిన ప్రదేశం గుట్టల మధ్యన నివాసం ఉంటున్నటువంటి ప్రజలు రానున్న ఎండాకాలంలో ఎండ వేడిమితో పాటు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడే అవకాశం ఉందని ముందస్తు చర్యలు చేపట్టి ఆ ప్రాంత నివాస కుటుంబాలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ఇక్కడ ఉన్నటువంటి మంచినీటి బోరును కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ ఆధీనంలో ఉంచుకొని ఇతరులకు నీళ్లు అమ్ముకుంటూ అక్కడి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే మున్సిపాలిటీ అధికారులు జోక్యం చేసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. మున్సిపాలిటీ ఏర్పాటు కాకముందు ఇంటి నిర్మాణం చేసుకున్నటువంటి ప్రజలకు నామినల్ ఫీజుతో పర్మిషన్లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శాఖ కార్యదర్శి అయితరాజు యాదయ్య, మాదరబోయనవెంకన్న, బద్దుల రమేష్, గణేష్, శ్రీ హరి పాల్గొన్నారు.

లోక్ ఆదాలత్ ద్వారా ఇద్దరు గెలుస్తారు

నవతెలంగాణ-రామన్నపేట

రాజీమార్గమే రాజా మార్గం అదే మరవద్దు..లోక్ అదాలత్ పరిష్కరించుకుంటే ఇద్దరూ గెలుస్తారని, దీంతో సమయం డబ్బు ఆదా అవుతుందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష అన్నారు.రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. 165 క్రిమినల్, సివిల్ కేసులను రాజీవ్ మార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాలు రోజురోజుకు పెరిగిపోవడం బాధాకర మన్నారు. భూమి పంచాయితీలు, డబ్బుల పంచాచితీలు కోర్టుకు విపరీతంగా వస్తున్నాయన్నారు. వస్తున్న కేసులన్నీ క్షణికావేశంలో చేసినవేనన్నారు. నేరాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని, కోర్టు చుట్టు తిరగడం ద్వారా ఒక్కరే గెలుస్తారని, రాజీ చేసుకుంటే ఇద్దరు గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి మజీద్, సీఐ వెంకటేశ్వర్లు, సీనియర్ అడ్వకేట్స్ జినకల ప్రభాకర్, మామిడి వెంకట్‌రెడ్డి, డి.సత్తయ్య, సుక్క శ్రవణ్‌కుమార్, రమేష్, ఎస్‌బీఐ, ఇతరబ్యాంకు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రమైక ఆదర్శ మహిళలు తల్లీ ,కూతురు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్ పల్లి మండల కేంద్రంలో గల స్థానిక బస్టాండ్ ఆవరణలో దాదాపు ఉదయం 5 గంటల నుండి దినచర్య మొదలుపెడితే రాత్రి 11 గంటల వరకు తల్లి కూతుర్లు ఇద్దరు నిర్విరామంగా కృషి చేస్తూ తమ రోజువారి జీవితాన్ని గడపడమే కాకుండా పలువురికి ఉపాధి కల్పిస్తూ హాట్సాఫ్ అనిపించుకుంటున్న ఆ తల్లి కూతుర్ని ఇద్దరినీ కలవాలంటే కేరాఫ్ అడ్రస్ వెంకటమ్మ హోటల్ కు వెళ్లాల్సిందే. సుమారుగా 30 సంవత్సరాల నుండి పట్టణ కేంద్రంలో బస్టాండ్ సమీపంలో చిరు వ్యాపారాన్ని(హెూటల్) తన జీవన భృతి కోసం ప్రారంభించిన మాశెట్టి వెంకటమ్మకు తోడుగా డిప్లమా చదివిన కూతురు మా శెట్టి జ్యోతి కొంతకాలం హైదరాబాద్‌లో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్లో పనిచేసినప్పటికి హోటల్ నిర్వహణలో తల్లి పడుతున్న ఇబ్బందులను గమనించి ఉద్యోగానికి రాజీనామా చేసి తల్లితో పాటు చేదోడు వాదోడుగా ఉంటూ తన హెూటల్లో ఐదుగురు సిబ్బందికి ఉపాధి కల్పిస్తూ సమాజానికి తమ వంతు సహాయం చేస్తున్న వీరి కృషిని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గుర్తిస్తూ అభినందించడం సబబే. ప్రభుత్వము తమలాంటి వారిని గుర్తించి సంక్షేమ పథకాల ద్వారా ప్రోత్సాహాన్ని అందించాలని వెంకటమ్మ కోరుతున్నారు.

మహిళల పురోగమనంతోనే దేశాభివృద్ధి సంపూర్ణం

ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

మహిళలు అన్ని రంగాలలో పురోగమించినప్పుడే దేశ అభివృద్ధి సంపూర్ణం అవుతుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శకుంతల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నాయని కొనియాడారు. మహిళాశక్తిని చాటే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం యాదవ సంఘం భవనంలో కేక్ కట్ చేసి మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి చైర్మన్ ఏసబోయిన వెంకటేశం, మహిళా ప్రతినిధులు ఏర్పుల రేణుక యాదవ్, మహిళలు పాల్గొన్నారు.

సమాజంలో సగభాగం, సామాజిక రాజకీయలో వెనుక భాగం

నవతెలంగాణ-హాలియా

మహిళలు సమాజంలో సగభాగం ఉన్నారని కానీ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అవకాశాలలో అట్టడుగునకు నెట్టబడుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు ఆవేదన వ్యక్తపరిచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హాలియాలో మున్సిపల్ మహిళా కార్మికులను సన్మానించి అనంతరం వారికి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పాలకులు మారిన వారి పాలనా విధానంలో మహిళలను చిన్నచూపే చూస్తున్నారన్నారు ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ అభివృద్ధి పెరుగుతుందని ఇది యావత్ ప్రజానికం గుర్తించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రేబెల్లి వెంకటేశ్వర్లు మున్సిపల్ నాయకులు అన్యపాక శ్రీను ,వెంకటయ్య ,అంజి శంకర్, జానీ ,అశోక్ ,చిట్టిబాబు ,కాశమ్మ ,రజిత ముత్యాలమ్మ సైదమ్మ ,పార్వతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మనువాదమే మహిళల అణిచివేతకు కారణం

కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమాజంలో 3 వేల సంవత్సరాలు మనుస్మృతి ఆధారంగా మహిళలను, శూద్రులను, దారుణమైన అంక్షలతో అణిచి వేసిందని అత్యంత కఠినమైన శిక్షలతో మనిషినే మనిషిగా గుర్తించని దాని ఆనవాళ్లను పెకిలించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నల్గొండలోని ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్లో మనువాదం మహిళలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుస్మృతి ఆధారంగానే విద్య కు దూరం చేశారని తెలిపారు సతీసహగమనం లాంటి కఠినమైన నిర్ణయాలతో నిమ్న జాతులను ఈ సమాజానికి దూరంగా నెట్టివేసిందన్నారు నేడు పాలకులు ఆలంబిస్తున్న విధానాల వలన కులము మతము ఆధారంగా హింస కొనసాగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని తెలిపారు కనీస భద్రత లేదని ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటు చేతుల్లో పెట్టి ఆర్థికంగా ధనవంతులకు మాత్రమే చదువుకోవాలనే నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వమే నాంది అన్నారు .మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు అక్రమాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు నికరంగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కిరణ్ ,శిరీష ,కల్పన ,ఇందిరా ,ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సాధికారికతోనే అభివృద్ధి

డీసీసీ అధ్యక్షుడు శంకర నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళల సాధికారికతోనే సమాజాభివృద్ధికి సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానిక లక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కేతవత్ ప్రమీల,లలిత భాయి, సరోజ, రమ్యశ్రీ, బుజ్జి, నీలా, రంజిత, సుగుణాలను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, కిషన్ నాయక్,మక్లా నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆసుపత్రి రెనోవా సెంచరీ హాస్పిటల్స్, రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా వాసవి భవన్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 350 మంది మహిళలు, ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా డా. ఎన్. పి. పద్మాకర్, డా.లలిత పిడపర్తిలు మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఒత్తిడి మరియు ఇతరత్రా కారణాల వల్ల మహిళలు ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదురుకుంటున్నారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాల వలన నియమిత కాలంలో పరీక్షలు చేసుకోవడం వలన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకొని తగిన చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ముందుగా రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ నిర్వాహకులు డా.లలిత పిడపర్తి, డా. ఎన్. పి. పద్మాకర్, డా. అశ్విని కుమార్ మైనేని, డా. ఖాజా అహ్మద్ ఖాన్ ఇంతియాజ్, డా.ప్రపుల్ కుమార్ మాండారి, డా. రామా వాగ్మారే, వైద్యులను శాలువాలతో ప్రత్యేకముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షకుడు కర్నాటి రమేష్, కోశాదికారి సి.శ్రీనివాస్, రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు రేపాల అంతయ్య, కార్యదర్శి నరేందర్, రోటరీ క్లబ్ సభ్యులు జి.దయాకర్, కే.రాంమూర్తి, రంగా హరనాథ్, లవ కుమార్, సుబ్రమణ్యం, రెనోవా సెంచరీ హాస్పిటల్స్ పారా మెడికల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పథకాలపై జాప్యం చేస్తున్న ప్రభుత్వం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగ గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



మహిళా పథకాల అమలుపై ప్రభుత్వం కాలయాపన చేస్తుందని,పథకాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.శనివారం స్థానికంగా ఆయన మాట్లాడారు.పథకాలను ఏదో ఒక సందర్భాలలో తాత్కాలికంగా ప్రారంభించడం తప్ప అమలు పూర్తి స్థాయిలో జరగడం లేదన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా ప్రభుత్వం మహిళలను మోసం చేస్తుందన్నారు.ఏదో ఉడత భక్తిగా వచ్చిన కొత్తలో మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం పెట్టిందని,కానీ అది పూర్తిగా మహిళా ఉద్యోగులకే ప్రయోజనం చేకూరుతుందని,సాధారణ మహిళలు నిత్యం వ్యవసాయం,కూలీ పనులలో బిజీగా ఉంటారని ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం తక్కువ అన్నారు.రైతులకు రైతుబంధు,రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్.మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి

నవతెలంగాణ-మునుగోడు



నేటి ప్రస్తుత సమాజ అభివృద్ధి లో మహిళా పాత్ర కీలకం అని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ నర్మద కి ఆసుపత్రి సిబ్బందితో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాని వంశీకృష్ణ, మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, గణేష్, శివ,ఆస్పత్రి సిబ్బంది పద్మ, సులోచన, నవీన్, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎం విద్యార్థుల ప్రతిభకు పురస్కారం

నవతెలంగాణ-నకిరేకల్



ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ఏవీఎం పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి పురస్కారాలు అందుకున్నారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఊడుగు శ్రావ్య రాష్ట్రస్థాయిలో, కందాల అభయ్ నారాయణరెడ్డి, కందాల రిషబ్ నారాయణరెడ్డి, మాద యశస్విని, చెట్టుపల్లి జోసెఫ్ జిల్లా స్థాయి బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు కందాల స్వప్న రెడ్డి దక్కించుకున్నారు. ప్రతిభా పురస్కరణ అందుకున్న విద్యార్థులను ఉత్తమ కరస్పానిట్ అవార్డు అందుకున్న స్వప్నారెడ్డిని ఏవీఎం విద్యాసంస్థల చైర్మన్ కందాల పాపిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల అడ్మినిస్ట్రేటర్ జితేందర్ రెడ్డి, భరత్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉన్నారు.

బుచ్చిరెడ్డికి బాలసాహిత్య పురస్కారం అందజేత

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కనగల్ మండలంలోని చిన్న మాధారం ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి కి 2025 సంవత్సరానికి ఉత్తమ బాలసాహిత్య పురస్కారం లభించింది. శనివారం కడప జిల్లా లోని ప్రొద్దుటూరులో జరిగిన కునిరెడ్డి ఫౌండేషన్, చదువుల సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపాక అధ్యక్షులు శివ చంద్రారెడ్డి, డి కె.చదువుల బాబు ప్రముఖ సాహితీ వేత్త నరాల రామారెడ్డి చేతుల మీదుగా మెమొంటో, సన్మాన పత్రం, శాలువ తో ఘనంగా సన్మానించారు. బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు పుస్తకానికి బాలసాహిత్య పురస్కారం అందజేశారు. బుచ్చిరెడ్డికి పురస్కారం లభించడం పట్ల పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వల్లపట్ల పద్మ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజ వెంకటేశ్వర్ రెడ్డి, దస్తగిరి, డాక్టర్ హరికిషన్, సన్నపు రెడ్డి వెంకట్రామ్ రెడ్డి, లగిశెట్టి ప్రభాకర్, వంశీధర్, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలతో పాటు వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది కవులు, రచయితలు పాల్గొన్నారు.



కొమ్మగోని శంకరయ్యకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొమ్మగోని శంకరయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి గాయపడటం జరిగింది. ఈ విషయాన్నీ కానా స్థానిక ప్రతినిధి నాతి స్వామి, పొలగొని విజయ్ ద్వారా తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, వేంటనే వారి కుటుంబానికి రూ.10 వేల రూపాయల ఆర్థికసాయాన్ని మంజూరుచేసి, ఆర్థిక సహాయాన్ని కానా స్థానిక ప్రతినిధులు నాతి కాటమయ్య, నాతి స్వామి, అంతటి స్వామి, కె జి కె ఏస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగుల అచ్చాలు, జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, మండల అధ్యక్షుడు మావిడి హనుమంతు, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు నాతి వెంకట్రామయ్య గారి చేతులమీదుగా బాధితుడు కొమ్మగోని శంకరయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలగోని విజయ్, డీలర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అంతటి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి సత్తయ్య , అంతటి నరేష్, లోడే మహేష్, కొంపెల్లి అభి, అంతటి అజయ్ , తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

నవతెలంగాణ- వేములపల్లి



మహిళలకు అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను గౌరవించినచోట శుభం వర్ధిల్లుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అనిరెడ్డి మాధవి, తంగేళ్ల నాగమణి, పుట్టలా రాధిక ,బోడ మ్మ, రాములమ్మ, జయమ్మ ,లక్ష్మమ్మ ,రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామిరెడ్డి, అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



అంతర్జాతీయం మహిళా దినోత్సవం వేడుకలను శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని గౌతమి టాలెంట్ స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సన్మానం చేసి మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ నయీమ్ హుస్సేన్, కాజా, యూసుఫ్, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి ప్రమీల, క్రాంతి, స్వాతి, చందన, సంధ్య, మాధవి, శ్వేత, అజీమా, ఇందిరా, సౌజన్య, తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకులు మారినా పేదల జీవితాల్లో రాని మార్పు

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



ప్రభుత్వాలు,పాలకులు మారిన పేదల జీవితాలలో మాత్రం మార్పులేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పైన నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులతో పాటు,ప్రభుత్వాలు అందించే పథకాలు అర్హులైన నిరుపేదలకు దక్కడం లేదన్నారు.అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు వెంటనే మంజురు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య,ఆర్.సత్యనారాయణ, డి.దేవయ్య, చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవ ం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నైబాయి గ్రామంలో శనివారం ఆంజనేయ స్వామి మూడో వార్షికోత్సవము సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సామ యుగంధర్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల మహిళా ధ్యక్షురాలుగా ఎస్.కె అస్రాభి

నవతెలంగాణ-నాంపల్లి

కాంగ్రెస్ నాంపల్లి మండల మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి కూడా నాంపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె అస్రాభి చాంద్ పాషా ను నియామకం చేస్తూ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు అస్రాభి కృతజ్ఞతలు తెలియజేశారు.